RNI-TELTEL/2017/72695

21 జనవరి 2023

శుభ తెలంగాణ

శనివారం | మేడ్చల్

ఎడిటర్: ఎన్ సీ శేఖర్

సంపుటి : 5, సంచిక :321

వెల: 4 రూ/.

Website: www.subhatelangana.in

Published From Medchal, Circulated at Jagtial, Jangaon, Jayashankar, Bhoopalpally, Jogulamba Gadwal, Kamareddy, Karimnagar, Khammam, Komaram Bheem Asifabad, Mahabubabad, Mahabubnagar, Mancherial, Medak, Medchal, Nagarkurnool, Nalgonda, Nirmal, Nizamabad, Peddapalli, Rajanna Sircilla, Rangareddy, Sangareddy, Siddipet, Suryapet, Vikarabad, Wanaparthy, Warangal (Rural), Warangal (Urban), Yadadri, Bhuvanagiri.

ఏ క్షణమైనా కేసీఆర్ మధ్యంతర ఎన్నికలకు వెళ్తారు

హైదరాబాద్(శుభ తెలంగాణ): ముఖ్యమంత్రి కేసీఆర్ ఏ క్షణమైనా మధ్యంతర ఎన్నికలకు వెళ్లే అవకాశం ఉందని కాంగ్రెస్ ఎంపీ కోమటిరెడ్డి వెంకటరెడ్డి తెలిపారు. కాంగ్రెస్ పార్టీని ఎన్నికలకు సిద్ధం చేయాలని రాష్ట్ర వ్యవహారాల ఇన్‌ఛార్జి మానిక్‌రావు థాక్రేకి చెప్పినట్టు ఎంపీ కోమటిరెడ్డి వెంకటరెడ్డి తెలిపారు. ఎన్నికలకు 6 నెలల ముందు 50 శాతం టిక్కెట్లు ఖరారు చేయాలని చెప్పానన్నారు. తాము 'హాథ్? సే – హాథ్ జోడో యాత్ర'పై చర్చించామన్నారు. గాంధీభవన్‌లో కాదు గ్రౌండ్‌లోకి వెళ్లాలని చెప్పానన్నారు. నిరుద్యోగ సమస్య తీవ్రంగా ఉందని, ప్రజా సమస్యలపై పోరాటం చేయాలని వివరించానన్నారు. ఇన్‌ఛార్జి కూడా జిల్లాల్లో మీటింగ్‌లు పెట్టాలని సూచించానని, అందుకు థాక్రే అంగీకరించారని చెప్పారు. వీటితో పాటు అనేక అంశాలు చర్చకు వచ్చినట్టు వివరించారు.

అంతకుముందు పీసీసీ చీఫ్ రేవంత్ రెడ్డితోనూ ఎంపీ కోమటిరెడ్డి వెంకటరెడ్డి భేటీ అయ్యారు. పలు విషయాలపై ఇద్దరూ మాట్లాడుకున్నారు. మరోవైపు.. కాంగ్రెస్ సీనియర్?నాయకులు మధుయాష్కీ, దామోదర రాజనర్సింహ

వివరాలు 2లో..

ఫిబ్రవరి తొలివారంలో రాష్ట్ర బడ్జెట్!

కలలుగన్న తెలంగాణ సాకారమైంది. పెద్ద రాష్ట్రాలకు దీటుగా తెలంగాణ ప్రగతి సాధిస్తున్నది. 8 ఏండ్ల క్రితం రూ.1.24 లక్షలుగా ఉన్న రాష్ట్ర తలసరి ఆదాయం ఇప్పుడు రూ.2.75 లక్షలకు చేరింది. కేంద్రం ఎన్ని ఆర్థిక ఆంక్షలు పెట్టినా రికార్డు స్థాయి వృద్ధితో దూసుకుపోతున్నది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరం ముగియకముందే 19-20శాతం వృద్ధిని సాధించి తెలంగాణ సరికొత్త మైలురాయిని దాటింది.

- 1న కేంద్ర బడ్జెట్.. ఆ లెక్కరాగానే మన పద్దు
- 3 లేదా 5వ తేదీ నుంచి అసెంబ్లీ సమావేశాలు
- ఈసారి 3 లక్షల కోట్ల దాకా ఉండే అవకాశం
- ఇప్పటికే రెండు లక్షల కోట్లు దాటిన వ్యయం
- మార్చి ఆఖరుకు మరింత పెరిగే చాన్స్
- సొంత ఆదాయ వృద్ధిలో రాష్ట్రం రికార్డు
- 19 నుంచి 20 శాతం దాకా పెరుగుదల
- కేంద్రం ఆర్థిక ఆంక్షలు పెట్టినా ఆగని వృద్ధి
- పెద్ద రాష్ట్రాలకు దీటుగా తెలంగాణ ప్రగతి
- పురోగమనంపై సీఎం కేసీఆర్ సంతృప్తి
- పద్దులపై నేడు ఉన్నత స్థాయి సమీక్ష
- జాతీయ రాజకీయాల్లో మరింత వేగం
- అందులో భాగంగానే బడ్జెట్ ముందుకు



హైదరాబాద్(శుభ తెలంగాణ): :రాష్ట్ర ప్రభుత్వం ఫిబ్రవరి తొలివారంలో బడ్జెట్ ప్రవేశపె ట్టాలని భావిస్తున్నట్టు విశ్వసనీయ వర్గాలు తెలిపాయి. ఫిబ్రవరి 3 లేదా 5వ తేదీ నుంచి బడ్జెట్ సమావేశాలు ప్రారంభిం చనున్నట్టు తెలిసింది. వాస్తవానికి రాష్ట్ర బడ్జెట్‌ను మార్చి మొదటివారంలో ప్రవేశపెడుతుంటారు. అయితే సీఎం కేసీఆర్ కొన్ని నెలలుగా జాతీయ రాజకీయాలపై సీరియస్‌గా దృష్టిపెట్టిన సంగతి తెలిసిందే. టీఆర్ఎస్ పార్టీ బీఆర్ఎస్‌గా మారిన తర్వాత వేగం మరింత పెరిగింది. ముఖ్యంగా ఖమ్మం సభతో దేశ ప్రజలంతా సీఎం కేసీఆర్ గురించి, తెలంగాణ గురించి ఆలోచించ డం మొదలుపెట్టారు. మూడు రాష్ట్రాల సీఎంలు, ఇద్దరు జాతీయ పార్టీల కీలక నేతలు హాజరుకావడంతో దేశ రాజకీయాల్లో ఒక్కసారిగా పరిణా మాలు మారిపోయాయి.అనేక రాష్ట్రాలు తెలంగాణ అభివృద్ధిని పరిశీలిస్తున్నాయి. ఈ నేపథ్యంలో జాతీయ రాజకీయాల్లో మరింత వేగం, చొరవ పెరగాలని సీఎం కేసీఆర్ నిర్ణయించినట్టు తెలిసింది. ఇందుకోసం తెలంగాణ బడ్జెట్‌ను త్వరగా పూర్తి చేయాలని భావిస్తున్నట్టు విశ్వసనీయ వర్గాలు తెలిపాయి. కేంద్ర ప్రభుత్వం వార్షిక బడ్జెట్‌ను ఫిబ్రవరి 1న ప్రవేశపెడుతుంది. ఇందులో రాష్ట్రానికి సంబంధించి తేలాల్సిన లెక్కలు రెండు మాత్రమే ఉంటాయి. ఎఫ్ఆర్బీఎం రూపంలో రాష్ట్రానికి వచ్చేది ఎంత? కేంద్ర పన్నుల్లో రాష్ట్రాలకు వాటా (డివొల్యూషన్–స్టేట్స్ షేర్ ఇన్ సెంట్రల్ ట్యాక్సెస్) ఎంత వస్తుంది? అన్న రెండు అంశాలు తెలిస్తే సరిపోతుంది. ఫిబ్రవరి 1న కేంద్రం బడ్జెట్‌ను

వివరాలు 2లో..

కృష్ణా నది జలాల పంపకాలపై సుప్రీంకోర్టులో విచారణ

హైదరాబాద్(శుభ తెలంగాణ): కృష్ణా నది జలాల పంపకాలపై సుప్రీంకోర్టులో విచారణ జరిగింది. మార్చి14 కు కేసు విచారణను సుప్రీంకోర్టు వాయిదా వేసింది. కృష్ణా నది జలాల పంపకాలపై కర్ణాటక సర్కార్ పిటిషన్ దాఖలు చేసింది. కృష్ణా నది జలాల కేటాయింపుపై బ్రిజేష్ కుమార్ ట్రిబ్యునల్ 2010లో అవార్డును వెల్లడించిందని పిటిషన్ లో కర్ణాటక ప్రభుత్వం పేర్కొంది. ఈ పిటిషన్లపై ఈ నెల 10, 11 తేదీల్లో తెలంగాణ, కర్ణాటక, మహారాష్ట్ర, ఆంధ్రప్రదేశ్ కోర్టుల్లో సుదీర్ఘ వాదనలు సాగాయి. జస్టిస్ సూర్యకాంత్, జస్టిస్ వి. రామసుబ్రమణియన్ తో కూడిన ద్విసభ్య ధర్మాసనం విచారణ చేపట్టింది. తెలంగాణ తరపు సీనియర్ అడ్వకేట్ సీఎస్ వైద్యనాథన్ హాజరయ్యారు.

ఎయిరిండియాకు రూ.30 లక్షల జరిమానా

హైదరాబాద్(శుభ తెలంగాణ): ఎయిరిండియా విమానంలో ఓ మహిళపై ప్రయాణికుడు మూత్ర విసర్జన చేసిన ఘటనపై డైరెక్టరేట్ జనరల్ ఆఫ్ సివిల్ ఏవియేషన్ చర్యలు తీసుకుంది. ఎయిరిండియాకు రూ.30 లక్షల జరిమానా విధించింది. ఆ ఘటన జరిగిన న్యూయార్క్– ఢిల్లీ విమానంలోని పైలట్ లైసెన్సును మూడు నెలల

వివరాలు 2లో..

అగ్నిప్రమాదం జరిగిన బిల్డింగ్ ను కూల్చేయాలని నిర్ణయం

హైదరాబాద్(శుభ తెలంగాణ): అగ్ని ప్రమా దం జరిగిన బిల్డింగ్ ను కూల్చేయాలని నిర్ణయం సికింద్రాబాద్ నల్లగుట్ట బస్తీలోని ఐదం తస్తుల భవనంలోని డెక్కన్ స్పోర్ట్స్ మాల్ లో జరిగిన అగ్ని ప్రమాదంపై

వివరాలు 2లో..

ఆగష్టులోపు 10 లక్షల ప్రభుత్వ ఉద్యోగాలు

హైదరాబాద్(శుభ తెలంగాణ): ఆజాదీ కా అమృత్ మహోత్సవ్ కార్యక్రమంలో భాగంగా ఆగస్టు 15 లోపు 10 లక్షల మందికి ప్రభుత్వ ఉద్యోగాలు కల్పించనుందని కేంద్రమంత్రి కిషన్ రెడ్డి స్పష్టం చేశారు. సికింద్రాబాద్ లో జరిగిన రోజ్ గారి మేళాలో భాగంగా

వివరాలు 2లో..

డీజీపీని కూడా ఏపీకి పంపాలి

- తెలంగాణ సీఎస్ గా పనిచేసిన సోమేశ్ కుమార్
- ఇటీవల సొంత క్యాడర్ ఏపీకి బదిలీ
- డీజీపీ కూడా ఏపీ క్యాడర్ కు చెందినవారేనన్న రఘునందన్

వివరాలు 2లో..

ఐఏఎస్‌ల కేసు విచారణ ఈ నెల 27 కు వాయిదా

- అన్ని పిటిషన్లపై రెగ్యులర్ బెంచ్ విచారణ జరుపుతుందన్న హైకోర్టు సీజే
- వ్యక్తిగత వాదనలు వినిపిస్తామని చెప్పిన అధికారుల తరపు న్యాయవాదులు
- ఈ నెల 27కు విచారణ వాయిదా వేసిన కోర్టు
- గతంలో క్యాట్ ఇచ్చిన ఉత్తర్వులతో తెలంగాణలో పని చేస్తున్న ఏపీ క్యాడర్ ఆఫీసర్లు
- ఇటీవల ఇలాంటి కేసులోనే హైకోర్టు తీర్పుతో ఏపీలో రిపోర్టు చేసిన సోమేశ్ కుమార్

వివరాలు 2లో..

14 మంది ప్రధానులు 56 లక్షల కోట్ల అప్పు చేస్తే.. మోదీ ఒక్కరే ఎనిమిదేండ్లలో 100 లక్షల కోట్ల అప్పులు చేసిపెట్టారు. ఆయన గుజరాత్ సీఎంగా ఉన్నప్పుడు కేంద్రంలో అసమర్థ, అవినీతి ప్రభుత్వం ఉన్నది కాబట్టే డాలర్‌తో పోల్చితే రూపాయి విలువ రూ.60కి పెరిగిందని విమర్శలు చేశారు. మరి ఇప్పుడు ఎంతున్నది? రూపాయి విలువ రూ.82కు పడిపోయింది. మోదీ హయాంలో పక్కా సెంచరీ (రూ.100) కొడతారు. మరి ఇప్పుడు ఎవరు అసమర్థులో చర్చ జరగాలి.

అమెజాన్ పెట్టుబడి మరో 16,204 కోట్లు..

- 100 లక్షల కోట్ల అప్పుతో ఏం ఒరగబెట్టారు?
- తొమ్మిదేండ్లలో చేసిన ఒక్క గొప్ప పని చెప్పగలరా?
- బీజేపీ హయాంలో అతిపెద్ద విఫల పథకం ఉజ్వల యోజన
- ప్రస్తుతం దేశంలోని సమస్యలపైనే మేం గళమెత్తుతున్నాం
- నిరుద్యోగం, ద్రవ్యోల్బణం వంటి అంశాలపై చర్చ జరగాలి
- దేశం ముందు ప్రత్యామ్నాయ ఎజెండా ఉంచుతున్నాం
- తెలంగాణలో సాధ్యమైనవి దేశమంతటా ఎందుకు కావు?
- 8 ఏండ్లలో రాష్ట్రంలో 47 బిలియన్ డాలర్ల పెట్టుబడులు
- 80 శాతం కంపెనీలు కార్యకలాపాలు ప్రారంభించాయి

హైదరాబాద్(శుభ తెలంగాణ): ప్రధాని మోదీ తన తొమ్మిదేండ్ల పాలనలో దేశానికి ఏం మేలు చేశారని రాష్ట్ర ఐటీ, పురపాలక శాఖల మంత్రి కే తారకరామారావు ప్రశ్నించారు. రూ.100 లక్షల కోట్ల అప్పు చేసిన ప్రధాని మోదీ ఆ డబ్బుతో చేసిన ఒక మంచి పనిని కానీ, చేపట్టిన గొప్ప ప్రాజెక్టును గానీ చూపించగలారా? అని నిలదీశారు. నిరుద్యోగం, ద్రవ్యోల్బణం, డాలర్‌తో రూపాయి మారకం విలువ, గ్యాస్ ధరలు.. ఇలా అన్ని అంశాల్లోనూ దేశాన్ని దశాబ్దాలు వెనక్కి నెట్టారని విమర్శించారు. మతవిద్వేషాలు, విభజన రాజకీయాలతో ఈ అంశాలపై చర్చ జరుగకుండా అడ్డుపడుతున్నారని మండిపడ్డారు. అందుకే సీఎం కేసీఆర్ దేశం ముందు ప్రత్నామ్నాయ ఎజెండా ఉంచుతున్నారని చెప్పారు. దావోస్‌లో పర్యటిస్తున్న మంత్రి కేటీఆర్‌ను జాతీయ మీడియా చానల్ 'టైమ్స్ నౌ' ప్రత్యేకంగా ఇంటర్వ్యూ చేసింది. ఈ సందర్భంగా ఆయన చెప్పిన సమాధానాలు ఆయన మాటల్లోనే దేశంలోని అనేక రాష్ట్రాల ప్రతినిధులు దావోస్‌కు వచ్చారు. ఇందులో తెలంగాణ ప్రత్యేకత ఏమిటి?

వివరాలు 2లో..

కిషన్ రెడ్డి గాలి మాటలు మాట్లాడుతున్నారు

- సికింద్రాబాద్ డెక్కన్ స్పోర్ట్స్ మాల్ లో అగ్నిప్రమాదం
- కిషన్ రెడ్డి రాజకీయం చేస్తున్నారన్న తలసాని
- గుజరాత్ లో బ్రిడ్జి కూలిపోయి 180 మంది చనిపోయారని వెల్లడి
- దానిపై తామేమీ రాజకీయాలు చేయలేదన్న తలసాని

హైదరాబాద్(శుభ తెలంగాణ): సికింద్రాబాద్ లోని డెక్కన్ స్పోర్ట్స్ వేర్ మాల్ అగ్నికి ఆహుతైన ఘటనపై తెలంగాణ మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ మీడియాతో మా ట్లాడారు. కేంద్రమంత్రి కిషన్ రెడ్డి చేసిన వ్యాఖ్యల పట్ల మండిపడ్డారు. ఈ అగ్నిప్రమాదంపై కిషన్ రెడ్డి గాలి మాటలు మాట్లాడుతున్నారని విమర్శించారు. గుజరాత్ లో కేబుల్ బ్రిడ్జి కూలిపో యి 180 మంది చనిపోతే తామేమీ కిషన్ రెడ్డి లాగా రాజకీయాలు చేయలేదని స్పష్టం చేశారు.

వివరాలు 2లో..

కాంగ్రెస్ లోకి పెద్ద కరోనా వచ్చింది..

- సచిన్ పైలట్ పై పరోక్ష విమర్శ.. వీడియో వైరల్!
- గెహ్లోట్, పైలట్ మధ్య ముదురుతున్న వివాదం
- ఒకరిపై మరొకరు తరచూ విమర్శలు

వివరాలు 2లో..

ఫిబ్రవరి తొలివారంలో రాష్ట్ర బడ్జెట్!

- మొదటి పేజి తరువాయి

ప్రవేశపెట్టగానే రాష్ట్రానికి వచ్చే నిధులపై అధికారులు ఒక అంచనాకు వస్తారు. ఈ మేరకు ఈ వారంలో కసరత్తు పూర్తి చేసి, కేంద్రం బడ్జెట్ ప్రవేశపెట్టిన కొద్దిరోజుల్లోనే రాష్ట్ర బడ్జెట్ ప్రవేశపెట్టాలని ప్రభుత్వం భావిస్తున్నట్టు సమాచారం.

నేడు సీఎం సమీక్ష!

గత 10 రోజులుగా రాష్ట్ర బడ్జెట్‌పై భారీ స్థాయిలో కసరత్తు జరుగుతున్నట్టు తెలిసింది. అన్ని శాఖలు 2023-24 ఆర్థిక సంవత్సరానికి బడ్జెట్ ప్రతిపాదనలు పంపాలని ఈ నెల 9న రాష్ట్ర ప్రభుత్వం ఆదేశించింది. గత ఏడాది బడ్జెట్‌లో కేటాయించిన నిధులు, వాటి వినియోగం, వచ్చే ఏడాదికి సంబంధించిన ప్రతిపాదనలు నిర్ణీత ఫార్మాట్‌లో పంపించాలని ఆర్థిక శాఖ ఉత్తర్వులు జారీ చేసింది. వీలైనంత త్వరగా ఆన్‌లైన్‌లో పంపాలని స్పష్టం చేసింది. ఈ మేరకు దాదాపు అన్ని శాఖల నుంచి ప్రతిపాదనలు ప్రభుత్వానికి చేరినట్టు తెలిసింది. వీటి ఆధారంగా రాష్ట్ర ఆర్థిక శాఖ ఉన్నతాధికారులు కొన్ని రోజులుగా 2023-24 బడ్జెట్‌పై కసరత్తు చేస్తున్నట్టు సమాచారం. మరోవైపు ఆర్థిక శాఖ మంత్రి హరీశ్‌రావు కొన్ని రోజులు ఖమ్మంలో బీఆర్ఎస్ ఆవిర్భావ సభ ఏర్పాట్లలో తలమునకలయ్యారు. సీఎం కేసీఆర్ ఆదేశాల మేరకు సభ ఏర్పాట్లను దగ్గరుండి పర్యవేక్షించారు. ఇప్పుడు ఆయన తిరిగి వచ్చారు. దీంతో బడ్జెట్ తయారీపై పూర్తి స్థాయిలో దృష్టి కేంద్రీకరించినట్టు సమాచారం. బడ్జెట్‌పై సీఎం కేసీఆర్ శనివారం ఉన్నత స్థాయి సమీక్ష నిర్వహించే అవకాశం ఉన్నదని అత్యంత విశ్వసనీయ వర్గాలు తెలిపాయి. అన్ని శాఖల ఉన్నతాధికారులు హాజరవుతున్నట్టు తెలిసింది.

రూ.3 లక్షల కోట్ల వరకు బడ్జెట్?

2022-23లో ప్రభుత్వ వ్యయం ఇప్పటికే రూ.2 లక్షల కోట్లు దాటినట్టు అంచనా. ఈ ఆర్థిక సంవత్సరంలో ఇంకా రెండు నెలలు మిగిలి ఉన్నాయి. అవి కూడా కలుపుకొంటే రూ.2.10 లక్షల కోట్ల నుంచి రూ.2.15 లక్షల కోట్ల వరకు లెక్క తేలుతుందని ఆర్థిక నిపుణులు పేర్కొంటున్నారు. రాష్ట్ర సొంత ఆదాయ (స్టేట్ ఓన్ ట్యాక్స్ రెవెన్యూ) వృద్ధిలో తెలంగాణ దేశ చరిత్రలోనే రికార్డు సృష్టించినట్టు సమాచారం. రాష్ట్ర సొంత ఆదాయం (ఎస్‌వోఆర్) 19-20 శాతం వృద్ధి నమోదు చేసినట్టు విశ్వసనీయ వర్గాలు తెలిపాయి. ఎస్‌వోఆర్ అంటే రాష్ట్రానికి వచ్చే పన్ను, పన్నేతర ఆదాయం. దేశ చరిత్రలోనే ఇంత వృద్ధి రేటు సాధించిన రాష్ట్రం మరోకటి లేదని ఆర్థిక నిపుణులు స్పష్టం చేస్తున్నారు. ఈ లెక్కన 2023-24 ఆర్థిక సంవత్సరంలో రాష్ట్ర బడ్జెట్ రూ.2.85 లక్షల కోట్ల నుంచి రూ.3 లక్షల కోట్ల వరకు ఉండొచ్చని ఆర్థిక వర్గాలు అంచనా వేస్తున్నట్టు విశ్వసనీయంగా తెలిసింది. వాస్తవానికి రాష్ట్రంపై కేంద్ర ప్రభుత్వం అనేక రకాలుగా ఆర్థికంగా ఆంక్షలు పెట్టింది. కేంద్రం చర్యలతో రాష్ట్రానికి రావాల్సిన రూ.15 వేల కోట్ల వరకు నష్టపోయామని అధికార వర్గాలు అంచనా వేస్తున్నాయి. అయినా రాష్ట్ర ఆదాయ వృద్ధి మాత్రం ఎక్కడా తగ్గలేదని నిపుణులు పేర్కొంటున్నారు. సొంత ఆదాయంలో రికార్డు వృద్ధి సాధించి దేశంలోని ఇతర రాష్ట్రాలకు ఆదర్శంగా నిలిచిందని అభినందిస్తున్నారు. ఆదాయ వృద్ధి ద్వారా తెలంగాణ తాను బతుకుతూ.. దేశాన్ని బతికించిందని ప్రశంసిస్తున్నారు. తెలంగాణ ఆర్థిక వ్యవస్థ 'తాను పెరుగుతూ.. దేశ జీడీపీ పెరుగుదలలో కీలకపాత్ర పోషిస్తున్నది' అని కొనియాడుతున్నారు. దశాబ్దాల కింద ఏర్పడి, వైశాల్యంలో, ఆర్థికంగా పోల్చినా దేశంలోని ఇతర పెద్ద రాష్ట్రాలతో పోటీ పడి తెలంగాణ అగ్రస్థానానికి చేరడం గొప్ప విషయమని ప్రశంసిస్తున్నారు.

తెలంగాణ ముఖం తెల్లవడ్డది

ఎనిమిదన్నరేండ్ల ప్రస్థానాన్ని పరిశీలిస్తే.. 2014లో మొదలైన తెలంగాణ ప్రగతి పరుగులు నేటి వరకు కొత్త శిఖరాలకు చేరుతూనే ఉన్నాయి. కరెంటు కోతలు లేకుండా పోయాయి. కాళేశ్వర జలాలతో రాష్ట్రం కళకళలాడుతున్నది. పెట్టుబడులు తరలివస్తున్నాయి. వలసలు ఆగి, వేరే రాష్ట్రాల నుంచి ఇక్కడికి పెరిగాయి. సమర్థుడైన సీఎం కేసీఆర్ నేతృత్వంలోని రాష్ట్ర ప్రభుత్వం సంపదనను పెంచుతూ.. సంక్షేమ పథకాల రూపంలో ప్రజలకు పంచుతున్నది. ప్రభుత్వ పథకాలు, చర్యల ఫలితంగా రాష్ట్ర ప్రజల కొనుగోలు శక్తి పెరిగింది. 2014లో రూ.1.24 లక్షలుగా ఉన్న తలసరి ఆదాయం 2022 నాటికి రూ.2.75 లక్షలకు పెరిగింది. తద్వారా సొంత ఆదాయంలో గణనీయ వృద్ధి సాధించింది. మొత్తంగా ఇప్పుడు తెలంగాణ ముఖం తెల్లవడ్డది. పల్లె ముఖం మీద చిరునవ్వు కనబడుతున్నది.

'ఇది కదా నేను కలలుగన్న తెలంగాణ. ఉమ్మడి పాలనలో అణచివేతకు గురైన నా తెలంగాణ.. స్వరాష్ట్రంలో ఏ స్థానంలో ఉండాలనుకున్నానో అది నెరవేరింది. దశాబ్దాలపాటు దోపిడీకి గురైన నా తెలంగాణ ప్రజలను ఎలా చూడాలనుకున్నానో అది సాకారం అయ్యింది' అని సన్నిహితులతో సీఎం కేసీఆర్ వ్యాఖ్యానించినట్టు తెలిసింది. తెలంగాణ ప్రజలు కేవలం ఎనిమిదన్నరేండ్లలో చూసిన అభివృద్ధి, అందుకున్న ఫలాలు దేశ ప్రజలకు సైతం చేరువ చేయాలని సీఎం కేసీఆర్ నిర్ణయించుకున్నారు. దశాబ్దాల పాటు అసమర్థ పాలకుల చేతిలో కునారిల్లిన దేశం.. మోదీ హయాంలో అధఃపాతాళానికి పడిపోవడంతో సీఎం కేసీఆర్ కలత చెందుతున్నారు. ప్రజలు గెలవాలని తాను తండ్లాడుతుంటే.. తమ స్వార్థ రాజకీయం కోసం ప్రజల ప్రాణాలను పణంగా పెడుతున్న బీజేపీని చూసి బాధపడుతున్నారు. 'రాజకీయాల్లో పార్టీలు గెలువొద్దు.. ప్రజలు గెలువాలె' అనే నినాదంతో ప్రత్యామ్నాయ ఎజెండాను దేశం ముందు ఉంచుతున్నారు. ఈ ప్రయత్నాన్ని మరింత వేగవంతం చేసేందుకు ఈ ఆర్థిక సంవత్సరం బడ్జెట్‌ను ముందుగా ప్రవేశపెట్టాలని భావిస్తున్నట్టు సమాచారం.

అమెజాన్ పెట్టుబడి మరో 16,204 కోట్లు..

- మొదటి పేజి తరువాయి

సరైన ప్రాంతాన్ని ఎంచుకున్నప్పుడే సరైన ఫలితం వస్తుంది. దేశంలో పెట్టుబడులకు సంబంధించి ఎఫ్‌డీఐ నిబంధనలు, వాణిజ్య ఒప్పందాలు వంటివి మాత్రమే కేంద్ర ప్రభుత్వం చేతిలో ఉంటాయి. మిగతావన్నీ రాష్ట్రాల పరిధిలో ఉంటాయి. కంపెనీల ఏర్పాటుకు భూములు, కరెంటు, నీటి సరఫరా, మానవ వనరులు వంటి మౌలిక వసతుల అంశాలన్నీ రాష్ట్ర ప్రభుత్వాల చేతిలో ఉంటాయి. దావోస్‌లో భారత్ నుంచి ఐదారు రాష్ట్రాలు ప్రాతినిధ్యం వహిస్తున్నాయి. తమ రాష్ట్రంలోని వసతులను, పారిశ్రామిక అనుకూల విధానాలను వివరిస్తున్నాయి. అయినా.. పారిశ్రామికవేత్తలు తెలంగాణను పెట్టుబడుల గమ్యస్థానంగా గుర్తిస్తున్నారు.

మీరు కంపెనీలతో చర్చలు మాత్రమే జరుపుతున్నారా? నిజంగానే పెట్టుబడులు వస్తున్నాయా?

ఎంవోయూలు కుదుర్చుకొని ఆ తర్వాత గాలికి వదిలేసేందుకు మేము 'బ్రెంట్' తరహా సదస్సులు నిర్వహించడం లేదు. కంపెనీలతో నిజమైన ఒప్పందాలు కుదుర్చుకుంటున్నాం. ఆ సంస్థలు తరలివచ్చేలా చూస్తున్నాం. ఎనిమిదన్నరేండ్లలో తెలంగాణకు 47 బిలియన్ డాలర్ల పెట్టుబడులు తీసుకొచ్చాం. ఇందులో 80 శాతం కంపెనీలు తమ కార్యకలాపాలు మొదలుపెట్టాయి. ఫలితంగా 21 లక్షల మందికి ప్రత్యక్షంగా ఉద్యోగాలు కల్పించాం. కేవలం సెల్ఫ్ డిక్లరేషన్‌తో కంపెనీ తన కార్యకలాపాలను ప్రారంభించే అవకాశం కల్పించాం. ఏ ఇతర రాష్ట్రంలోనూ ఇలాంటి విధానం లేదు. అంతేకాదు.. లైఫ్‌సైన్సెస్ రంగంలో తెలంగాణ లీడర్‌గా ఉన్నది. ప్రపంచంలో ఉత్పత్తి అవుతున్న వ్యాక్సిన్లలో 33 శాతం తెలంగాణ నుంచే వస్తున్నాయి. అమెరికాకు చెందిన ఎఫ్‌డీఏ అనుమతులు పొందిన కంపెనీల్లో అత్యధికంగా తెలంగాణలోనే ఉన్నాయి. అందుకే.. నాలుగో పారిశ్రామిక విప్లవంలో తెలంగాణ కీలకపాత్ర పోషిస్తుందని మేం నమ్మకంగా చెప్తున్నాం. ఎందుకంటే తెలంగాణ లైఫ్ సైన్సెస్‌లో మాత్రమే కాదు.. ఐటీలోనూ గ్లోబల్ లీడర్. అందుకే.. విదేశీయులకు, ఎన్నారైలకు హైదరాబాద్ గురించి చెప్పేటప్పుడు 'మా నగరం దక్షిణ, ఉత్తర భారతదేశాల సమ్మేళనం. ఇక్కడ దోశతోపాటు రోటీ దొరుకుతుంది. బయాలజీతో టెక్నాలజీ స్నేహం చేస్తుంది. లైఫ్ సైన్సెస్‌తో డాటా సైన్స్‌ను కలుపుతుంది. మ్యాంగో వర్స్ నుంచి మెటా వర్స్ వరకు అన్నింటికీ కేంద్ర స్థానం' అని చెప్తుంటాను. ప్రపంచంలోనే అతిపెద్ద లిఫ్ట్ ఇరిగేషన్ కాళేశ్వరం ప్రాజెక్టును నాలుగేండ్లలోనే నిర్మించాం. ఇప్పటికీ త్రీగార్జెస్ డ్యామ్ గురించి మాట్లాడుతున్నారు.. కానీ రూ.లక్ష కోట్లు ఖర్చు పెట్టి కట్టిన ప్రపంచంలోనే అతిపెద్ద లిఫ్ట్ గురించి ప్రచారం జరగడం లేదు. ఈ ప్రాజెక్టు కింద 45 లక్షల ఎకరాలకు నీళ్లు అందుతున్నాయి. 2022లో రాష్ట్రంలో ధాన్యం ఉత్పత్తి 3 కోట్ల మెట్రిక్ టన్నులు. 2014తో పోల్చితే 500 శాతం పెరిగింది. అందుకే తెలంగాణను స్వాతంత్ర్య అనంతర భారతదేశంలోనే అత్యంత విజయవంతమైన స్టార్టప్‌గా పిలుస్తుంటాను.

ఉమ్మడి ఏపీలోనూ హైదరాబాద్ ఐటీ హబ్‌గా ఉన్నది. పెద్ద పెద్ద కంపెనీలు వచ్చాయి, దానిని తెలంగాణ ఘనతగా చెప్తున్నారు.

1947లో దేశానికి స్వాతంత్ర్యం వచ్చింది. హైదరాబాద్ రాష్ట్రానికి మాత్రం ఒక సంవత్సరం తర్వాత 1948 సెప్టెంబర్ 17న స్వాతంత్ర్యం వచ్చింది. అప్పుడు హైదరాబాద్ మిగులు రాష్ట్రంగా ఉన్నది. 1952లో తెలంగాణను బలవంతంగా ఆంధ్రతో కలిపారు. అప్పుడు కూడా తెలంగాణ మిగులు రాష్ట్రమే. 1968లో ఉద్యమం జరిగినప్పుడు కూడా హైదరాబాద్ మిగులు రాష్ట్రంగానే ఉన్నది. ఇవన్నీ నేను సొంతంగా చెప్తున్నవి కాదు. అప్పటి ఆర్థికశాఖ కార్యదర్శి బీపీఆర్ విఠల్ వంటి వారు చేసిన కేస్‌స్టడీలు ఉన్నాయి. 2001లో మళ్లీ ఉద్యమం మొదలైనప్పుడు కూడా తెలంగాణ ప్రాంతం మిగులు రాష్ట్రంగానే ఉన్నది. అంతేగానీ ఎవరో వచ్చి హైదరాబాద్‌ను అభివృద్ధి చేయలేదు. హైదరాబాద్‌కు 440 ఏండ్ల గొప్ప చరిత్ర ఉన్నది. ఇది ఎప్పటి నుంచో ధనిక రాష్ట్రం. హైదరాబాద్ పరిపాలకుడు నిజాం ప్రపంచంలోనే అత్యధిక ధనవంతుడని టైమ్ మ్యాగజిన్ వెల్లడించింది. అప్పట్లోనే హైదరాబాద్ తన సొంత ఎయిర్‌పోర్ట్, సొంత కరెన్సీ, రైల్వే లైన్ గల రాష్ట్రం. చెన్నై వంటి ప్రఖ్యాత నగరాల కన్నా చాలా ముందే హైదరాబాద్‌లో విద్యుత్తు ఉన్నది. రాష్ట్రంలో 1908లోనే కరెంటు ఉన్నది. విభజన తర్వాత 2014లో తెలంగాణ రాష్ట్రం ఏర్పడినప్పుడు హైదరాబాద్ ఐటీ ఎగుమతులు రూ.57 వేల కోట్లు. గతేడాది జూన్‌నాటికి ఎగుమతులు రూ.1.83 లక్షల కోట్లకు పెరిగాయి. ఇండియా వృద్ధి రేటు 9 శాతం ఉంటే తెలంగాణ వృద్ధి రేటు 16 శాతం. ఈ విషయాన్నే మేం చెప్తున్నాం. అంతేతప్ప హైదరాబాద్‌ను మేమే నిర్మించాం అని చెప్పడం లేదు.

బీజేపీ వ్యతిరేక కూటమిని ఎవరు ముందుగా ఏర్పాటు చేస్తే వారే ప్రధాని అభ్యర్థి అవుతారనే పోటీ మొదలైందని మీరు భావిస్తున్నారా?

నా దృష్టిలో చివరి ఆరు నెలల్లో రాజకీయాలు చేయడం అనేది ఆదర్శనీయం. కానీ కేంద్రంలో ప్రభుత్వాన్ని నడుపుతున్న పార్టీ 24 గంటలు ఎన్నికల ధ్యాసలోనే ఉంటున్నది. ఒకరోజు ఒక ఎలక్షన్ పూర్తికాగానే మరోచోట ఎన్నికల తతంగం మొదలవుతున్నది. దీంతో మేము కూడా అప్రమత్తం కావాలి. దేశంలో ప్రస్తుతం ఇంకో సమస్య ఏమిటంటే లాజిక్ కన్నా మ్యాజిక్‌ను ఎక్కువగా నమ్ముతుంటారు. గ్యాస్ సిలిండర్ కోసం దేశ మహిళలు ప్రపంచంలోనే అత్యధిక ధర చెల్లిస్తున్నారు. ఈ విషయాన్ని వాళ్లకు చెప్పాలి.

డీజీపీని కూడా ఏపీకి పంపాలి

- మొదటి పేజి తరువాయి

ఇటీవలి వరకు తెలంగాణ సీఎస్ గా పనిచేసిన సోమేశ్ కుమార్ ను కొన్నిరోజుల కిందట ఏపీ క్యాడర్ కు పంపించేసిన సంగతి తెలిసిందే. అయితే, ఇదే తరహాలో కొందరు ఉన్నతాధికారులు సొంత క్యాడర్ లో కాకుండా, తెలంగాణలో కొనసాగుతున్నారని బీజేపీ ఎమ్మెల్యే రఘునందన్ రావు ఆరోపిస్తున్నారు. అలాంటి అధికారుల్లో తెలంగాణ డీజీపీ కూడా ఉన్నారని, సోమేశ్ కుమార్ తరహాలో ఆయనను కూడా వెంటనే ఏపీ క్యాడర్ కు బదిలీ చేయాలని కోరారు. తెలంగాణలో ఉన్న ఏపీ క్యాడర్ ఐఏఎస్, ఐపీఎస్ అధికారులపై పీఎంవోకు ఫిర్యాదు చేసినట్టు ఆయన వెల్లడించారు. ఉన్నత సర్వీసుల అధికారులు ఎక్కడ పోస్టింగులు లభిస్తే అక్కడికి వెళ్లి పనిచేయాల్సి ఉంటుందని, సుప్రీం కోర్టు కూడా ఇదే విషయం చెబుతోందని అన్నారు. కానీ, కేంద్ర పరిపాలన ట్రైబ్యునల్ (క్యాట్) నిర్ణయంతో 15 మందిని సొంత క్యాడర్ కు పంపకుండా అడ్డుకున్నారని, ఇది సుప్రీంకోర్టు తీర్పునకు విరుద్ధమని రఘునందన్ రావు పేర్కొన్నారు.

సొంత క్యాడర్ లో కాకుండా, తెలంగాణలో కొనసాగుతున్న అధికారులను వారి సొంత క్యాడర్ కు పంపించాలని స్పష్టం చేశారు. హైదరాబాదులోని బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో మీడియాతో మాట్లాడుతూ ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు.

ఎయిరిండియాకు రూ.30 లక్షల జరిమానా

- మొదటి పేజి తరువాయి

పాటు సస్పెండ్ చేసింది. తన విధులు నిర్వర్తించడంలో విఫలమైనందుకు విమానాల్లో సేవలను పర్యవేక్షించే డైరెక్టర్‌కు రూ.3 లక్షల పెనాల్టీ విధించింది. గతేడాది నవంబరు 26వ తేదీన న్యూయార్క్ నుంచి ఢిల్లీకి వచ్చిన ఎయిరిండియా విమానంలో శంకర్ మిశ్రా అనే వ్యక్తి మద్యం మత్తులో 70 ఏళ్ల వృద్ధురాలిపై మూత్ర విసర్జన చేశాడు. బిజినెస్ క్లాసులో చోటుచేసుకున్న ఈ ఘటన తీవ్ర దుమారం రేపిన విషయం తెలిసిందే. బాధితురాలి ఫిర్యాదుతో ఢిల్లీ పోలీసులు శంకర్? మిశ్రాపై ఎఫ్ఐఆర్ నమోదు చేశారు. దీంతో శంకర్ మిశ్రా కొన్ని రోజుల పాటు పోలీసులకు చిక్కకుండా తప్పించుకొని తిరిగాడు. ఎట్టకేలకు ఈ నెల 7వ తేదీన పోలీసులు అతడిని బెంగళూరులో అరెస్టు చేశారు. అనంతరం అతను బెయిల్ కోసం ప్రయత్నించినప్పటికీ.. కోర్టు తిరస్కరించి జ్యుడీషియల్ కస్టడీ విధించింది. ఈ ఘటనలో ఎయిరిండియా సిబ్బంది తీరుపై పెద్ద ఎత్తున విమర్శలు వెల్లువెత్తాయి. దీంతో ఈ వ్యవహారాన్ని తీవ్రంగా పరిగణించిన ఎయిర్‌లైన్.. ఆ సమయంలో విమానంలో ఉన్న కెప్టెన్, క్యాబిన్ సిబ్బందిపై క్రమశిక్షణా చర్యలు చేపట్టిన సంగతి తెలిసిందే.

నిందితుడిపై ఎయిర్ ఇండియా నిషేధం

విమానంలో 70 ఏళ్ల వృద్ధురాలిపై మూత్ర విసర్జన చేసిన శంకర్ మిశ్రాపై ఎయిర్ ఇండియా నిషేధం విధించింది. నాలుగు నెలల పాటు ఎయిర్ ఇండియా విమానంలో ప్రయాణించకుండా నిషేధం విధించింది.

ఐఏఎస్‌ల కేసు విచారణ ఈ నెల 27 కు వాయిదా

హైదరాబాద్ : తెలం గాణ ఇన్ చార్జ్ డీజీపీ అంజనీ కుమార్ సహా పలువురు ఐఏఎస్, ఐపీఎస్ అధికారుల కేటాయింపులపై విచారణను తెలంగాణ హైకోర్టు వాయిదా వేసింది. 12 మంది బ్యూరో క్రాట్ల క్యాడర్ పై వేసిన పిటిషన్ ను హైకోర్టు ప్రధాన న్యాయ మూర్తి జస్టిస్ ఉజ్జల్ భుయాన్, జస్టిస్ ఎన్.తుకారాంజీలతో కూడిన డివిజన్ బెంచ్ శుక్రవారం విచారిం చింది. ట్రైబ్యునల్ వేర్వేరుగా తీర్పులు వెలువరిం చిందని ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ఉజ్జల్ భుయాన్ అభిప్రాయపడ్డారు. అన్ని పిటిషన్లపై రెగ్యులర్ బెంచ్ విచారణ జరుపుతుందని సూచించారు. ఈ సందర్భంగా వ్యక్తిగత వాదనలు వినిపిస్తామని అధికారుల తరపు న్యాయవాదులు కోర్టుకు విన్నవించారు. దీంతో తదుపరి విచారణను ఈనెల 27కు హైకోర్టు వాయిదా వేసింది.

ఏపీ క్యాడర్‌కు చెందిన 12 మంది ఆలిండియా సర్వీస్ ఆఫీసర్లు క్యాట్ మధ్యంతర ఉత్తర్వులతో తెలంగాణలో పని చేస్తున్నారు. వీరిలో తెలంగాణ ఇన్ చార్జ్ డీజీపీ అంజనీకుమార్, ఎడ్యుకేషన్ సెక్రటరీ వాకాటి కరుణ, ఫైనాన్స్ స్పెషల్ సెక్రటరీ రొనాల్డ్ రాస్ తదితరులు ఉన్నారు. ఏపీ క్యాడర్ కు చెందిన సోమేశ్ కుమార్ మొన్నటిదాకా తెలంగాణ సీఎస్ గా పని చేశారు. అయితే క్యాడర్ విషయంలో వారం కిందట హైకోర్టు స్పష్టమైన తీర్పు ఇవ్వడం.. అందుకు అనుగుణంగా డీవోపీటీ ఆదేశాలు జారీ చేయడంతో తెలంగాణలో సీఎస్ పోస్టును వదులుకుని.. రెండు రోజుల వ్యవధిలోనే ఏపీలో సోమేశ్ కుమార్ రిపోర్ట్ చేశారు.

కాంగ్రెస్ లోకి పెద్ద కరోనా వచ్చింది..

రాజస్థాన్ లో అధికార పక్షం లోనే ఉప్పు- నిప్పు అన్నట్లు ఉన్నది పరిస్థితి. ముఖ్యమంత్రి అశోక్ గెహ్లోట్, మాజీ ఉప ముఖ్యమంత్రి సచిన్ పైలట్ కు మధ్య పచ్చ గడ్డి వేస్తేనే భగ్గుమంటోంది. ఇద్దరు నేతలు ప్రత్యక్షంగానో, పరోక్షంగానో తరచూ విమర్శలు చేసుకుంటున్నారు. ఇటీవలి కాలంలో సొంత ప్రభుత్వంపై సచిన్ పైలట్ తీవ్ర విమర్శలు, ఆరోపణలు చేస్తున్నారు. ఈ నేపథ్యంలో గెహ్లోట్.. సచిన్ పైలట్ ను పరోక్షంగా కరోనా వైరస్‌తో పోల్చారు. ఇటీవల ఉద్యోగ సంఘం ప్రతినిధులతో అశోక్ గెహ్లోట్ ప్రీ బడ్జెట్ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో గెహ్లోట్ మాట్లాడుతూ.. కరోనా సంక్షోభం తర్వాత కాంగ్రెస్ పార్టీలోకి పెద్ద కరోనా ప్రవేశించిందని అనగానే సమావేశంలో ఉన్నవాళ్లందరూ పెద్దపెట్టున నవ్వేశారు. ఉప ఎన్నికలు ఉన్నా, రాజ్యసభ ఎన్నికలు ఉన్నా తమ ప్రభుత్వం ఉద్యోగుల సహకారంతో అద్భుతమైన పథకాలు తెచ్చిందని అన్నారు. ఉద్యోగుల సంఘం ప్రతినిధుల్లో ఒకరు అడిగిన ప్రశ్నకు బదులిచ్చిన రాజస్థాన్ సీఎం.. "నేను మీటింగ్ ప్రారంభించాను.. గతంలో కరోనా వచ్చింది.. మా పార్టీలోకి కూడా ఓ పెద్ద కరోనా ప్రవేశించింది" అని అన్నారు. ఆయన ఎవరి పేరునూ ప్రస్తావించకున్నా.. సచిన్ పైలట్ నే విమర్శించారనే చర్చ జరుగుతోంది. అశోక్ గెహ్లోట్ వ్యాఖ్యలకు సంబంధించిన వీడియో ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది.

కిషన్ రెడ్డి గాలి మాటలు మాట్లాడుతున్నారు

- మొదటి పేజి తరువాయి

భవనాల రెగ్యులరైజేషన్ పై కోర్టు స్టే ఉందన్న విషయం కిషన్ రెడ్డికి తెలియదా అని తలసాని ప్రశ్నించారు.

హైదరాబాదులో డెక్కన్ స్పోర్ట్స్ మాల్ వంటివి పాతిక వేల వరకు ఉండొచ్చని, అలాంటి కట్టడాల విషయంలో అనుసరించాల్సిన విధివిధానాలపై ఓ కమిటీ వేశామని వెల్లడించారు. అక్రమ కట్టడాలను ఇప్పటికిప్పుడు తొలగించడం కష్టమని తెలిపారు.

ఆగష్టులోపు 10 లక్షల ప్రభుత్వ ఉద్యోగాలు

- మొదటి పేజి తరువాయి

దేశ వ్యాప్తంగా 71 వేల మందికి ప్రధాని మోడీ నియామక పత్రాలు అందజేశారు. వివిధ ప్రభుత్వ శాఖలు, సంస్థల్లో కొత్తగా చేరిన వారు తమ అపాయింట్‌మెంట్ లెటర్‌లను వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అందుకున్నారు. ఈ కార్యక్రమంలో కేంద్రమంత్రితో పాటు పలువురు పాల్గొన్నారు. ఈ సందర్భంగా రానున్న కాలంలో కేంద్ర ప్రభుత్వం మరిన్ని ఉద్యోగాలు భర్తీ చేయనుందని కిషన్ రెడ్డి చెప్పారు. దేశంలో యువశక్తి చాలా ఉందన్నారు. ప్రభుత్వ ఉద్యోగం పొందిన వారు ఒక ఉద్యోగంలా కాకుండా సేవాభావంతో చేయాలని, దేశ అభివృద్ధికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ శాఖలు, సంస్థల్లో కొత్తగా చేరిన రిక్రూటర్లతో ప్రధాని మోడీ వీడియో

కాన్ఫరెన్సింగ్ ద్వారా సంభాషించారు. 'రోజ్‌గార్ మేళా' మన సుపరిపాలనకు గుర్తింపుగా మారిందని మోడీ అన్నారు. తమ వాగ్దానాలను నిలబెట్టుకుంటున్నామనడానికి ఇదే నిదర్శనమని చెప్పారు. తాము నిరంతరం ఉపాధి, స్వయం ఉపాధి అవకాశాలను సృష్టించేందుకు కట్టుబడి ఉన్నామన్న ప్రధాని... మౌలిక సదుపాయాల అభివృద్ధితో అవకాశాలు కూడా పెరుగుతున్నాయని తెలిపారు.

ఏ క్షణమైనా కేసీఆర్ మధ్యంతర ఎన్నికలకు వెళ్తారు

- మొదటి పేజి తరువాయి

మానిక్‌రావు ఠాక్రేతో సమావేశమై పలు విషయాలపై చర్చించారు.

ఎస్సీ, ఎస్టీ లోక్ సభ స్థానాల్లో ముగ్గురు సమన్వయకర్తల నియామకం

తెలంగాణలో ఎస్సీ, ఎస్టీ లోక్ సభ స్థానాల్లో ముగ్గురు సమన్వయకర్తలను కాంగ్రెస్? అధిష్ఠానం నియమించింది. ఎల్ డీఎం పేరిట సమన్వయకర్తలను నియమించింది. రాష్ట్రంలోని మూడు నియోజకవర్గాలకు సమన్వయకర్తలను ఏర్పాటు చేసింది. ఆదిలాబాద్ (ఎస్టీ) నియోజకవర్గానికి పిన్నింటి రఘునాథ్‌రెడ్డి, పెద్దపల్లి (ఎస్సీ) నియోజకవర్గానికి వైద్యుల అంజన్ కుమార్, వరంగల్ నియోజకవర్గానికి అహ్మద్ నాసిర్ ను నియమించింది.

అగ్నిప్రమాదం జరిగిన బిల్డింగ్ ను కూల్చేయాలని నిర్ణయం

- మొదటి పేజి తరువాయి

జీహెచ్ ఎంసీ అధికారులకు నివేదిక అందనుంది. ఇవాళ ఉదయం బిల్డింగ్? స్ట్రక్చర్ స్టెబిలిటీని వరంగల్ ఎన్ఐటీ డైరెక్టర్ రమణరావు, జీహెచ్ఎంసీ టౌన్ ప్లానింగ్ అధికారి ప్రదీప్ పరిశీలించారు. గంటల తరబడి భవనం మంటల్లో చిక్కుకోవడంతో స్లాబులు పాడైనట్లు గుర్తించారు. కొన్ని స్లాబులు క్రాస్ అయినట్లు కూడా గమనించారు. కింద ఫ్లోర్లు బాగా డ్యామేజీ కావడంతో రిపేర్ చేసేందుకు అవకాశం తక్కువని జీహెచ్?ఎంసీ అధికారులు చెబుతున్నారు. మరోవైపు అగ్నిప్రమాదం జరిగిన బిల్డింగ్? ను కూల్చేయాలని నిర్ణయించారు. అన్ని అనుకున్నట్లు జరిగితే శనివారం (ఈనెల 21న) బిల్డింగ్? ను జీహెచ్ఎంసీ అధికారులు కూల్చివేయనున్నారు. మాదాపూర్ ప్రాంతంలో గతంలో అక్రమ నిర్మాణాలను కూల్చిన ఏజెన్సీకే బాధ్యతలు అప్పగించే ఆలోచనలో అధికారులు ఉన్నట్లు తెలుస్తోంది. మరోవైపు మాలిక్ ట్రేడింగ్ అండ్ డీమాలిషన్ సంస్థ ప్రతినిధులు ఇప్పటికే ఘటనా స్థలాన్ని పరిశీలించారు. వారికే కూల్చివేత పనులు అప్పగించేందుకు జీహెచ్ఎంసీ అధికారులు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నారని తెలుస్తోంది. మంటలను ఆర్పేందుకు జీహెచ్ఎంసీ పరిధిలోని అన్ని ఫైర్ టెండర్లను అధికారులు ఉపయోగించారు. మంటలు అదుపులోకి రావడానికి 150 మంది ఫైర్ సిబ్బంది తీవ్రంగా శ్రమించారు. డెక్కన్ భవనం వేడి నుంచి సాధారణ స్థితి రావడానికి నిర్విరామంగా ఫైర్ ట్యాంకర్లతో వాటర్ పంప్ చేస్తున్నారు. బిల్డింగుకు డ్రిల్ వేసి వాటర్ పంప్ చేస్తున్నారు. ఏసీపీ స్థాయి అధికారుల ఆధ్వర్యంలో ఆపరేషన్ కొనసాగుతోంది.

నల్లగుట్ట బస్తీవాసులకు పునరావాసం

డెక్కన్ భవనం కారణంగా ఇబ్బంది పడుతున్న నల్లగుట్ట బస్తీవాసులకు రెవెన్యూ అధికారులు పునరావాసం కల్పించారు. బస్తీ వాసులకు భోజనాలు ఏర్పాటు చేశారు. డెక్కన్ బిల్డింగ్ కు పక్కనే నివాసం ఉంటున్న 150 మందిని ఖాళీ చేయించి..వారికి వసతి కల్పించామని సికింద్రాబాద్ %వీ=ా% శైలజ చెప్పారు. ఒకటి, రెండు రోజుల్లో పరిస్థితులన్నీ సర్దుకుంటాయని హామీ ఇచ్చారు. అప్పటి వరకూ నల్లగుట్ట బస్తీ వాసులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూసుకుంటామని హామీ ఇచ్చారు. పొగ కారణంగా ఇబ్బందులు పడ్డ వృద్ధులు, పిల్లల కోసం హెల్త్ క్యాంప్ ఏర్పాటు చేశామన్నారు.

ముగ్గురు యువకులు సజీవ దహనం..!

అగ్ని ప్రమాదంలో గల్లంతైన ముగ్గురు యువకులు సజీవ దహనమైనట్లు తెలుస్తోంది. వారంతా మంటల్లో కాలిపోయి ప్రాణాలు విడిచినట్లు సమాచారం. డ్రోన్ కెమెరాల్లో రికార్డైన విజువల్స్ ఆధారంగా బిల్డింగ్ వెనుక భాగంలో వారి డెడ్ బాడీలను అధికారులు గుర్తించినట్లు తెలుస్తోంది. ఘటనాస్థలానికి చేర

బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేత

- బిజెపి రాష్ట్ర నాయకులు ఎర్రబెల్లి. మదన్ మోహన్ రావు..

గుండ్రపల్లి గ్రామంలో గత కొద్ది రోజుల క్రితం అనారోగ్యంతో ఇటికాల ఆంజనేయులు సతీమణి ఇటికాల లక్ష్మి మరణించగా వారి కుటుంబాన్ని బిజెపి కార్యకర్తలు పరామర్శించి వారి కుటుంబానికి క్వింటా బియ్యాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో బీజేపి రాష్ట్ర నాయకులు అటల్ సేన జాతీయ కార్యదర్శి కనపర్తి. సతీష్ రావు, మండల పార్టీ ఉపాధ్యక్షులు దామరచర్ల. రామారావు,జిల్లా నాయకులు తాళ్లపల్లి. రమేష్, గుండ్రపల్లి గ్రామంలో నూతనంగా ఎన్నుకున్న గ్రామ పార్టీ అధ్యక్షులు మందడి. రంగారావు, ప్రధాన కార్యదర్శి బోల్ల. వెంకటేశ్వర్లు, ఉపాధ్యక్షులు బొంపల్లి. పురుషోత్తం, వేపూరి. మోహన్ రావు, మనుబోతుల. సాంబిరెడ్డి, ఫస్ట్ బూత్ అధ్యక్షులు కందుకూరి. వెంకట నరసింహ చారి, ప్రధాన కార్యదర్శి కనపర్తి. వెంకటేశ్వర్లు, రెండవ బూతు అధ్యక్షులు బొమ్మనపల్లి. యాకా%శీ%బ్ర చారి, ప్రధాన కార్యదర్శి గుగులోతు. నందా నాయక్ తదితర బిజెపి పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

కంటి వెలుగు కార్యక్రమంలో సెకండ్ ఏఎన్ఎంల నిరసన.

మహబూబాబాద్: మహబూబాబాద్ జిల్లా గూడూరు మండలం తీగలవేణి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలోని కంటి వెలుగు కార్యక్రమంలో సెకండ్ ఏఎన్ఎంలు పని భారం తగ్గించాలని నిరసన వ్యక్తం చేశారు. వైద్య శాఖలో విధులు నిర్వహిస్తున్న సెకండ్ ఏఎన్ఎమ్ లకు తీరని పని ఒత్తిడి పెరిగిందని పని భారాన్ని తగ్గించాలని వారు డిమాండ్ చేశారు. తమ గోడును పట్టించుకునే నాధుడే కరువయ్యారని సెకండ్ ఏఎన్ఎమ్ నిరసనకు దిగారు. అదనపు పని భారం తో విధులు నిర్వహిస్తున్న మాకు దానికి తగ్గ పారితోషికం ఇవ్వటంలేదని వారు వాపోయ్యారు. వ్యాక్సిన్ అలెవెన్సులు, ఇవ్వటం లేదని పలు రకాల సమస్యలతో విధులు నిర్వహిస్తున్న కూడా తాజాగా కంటి వెలుగు రెండవ విడతలో పని భారాన్ని పెంచి మరింత వత్తిడికి గురి చేస్తున్నారని వారు ఆవేదన వ్యక్తం చేస్తు రాష్ట్ర ప్రభుత్వం నికి సెకండ్ ఏఎన్ఎమ్ ల్ డిమాండ్లు తీయజేసేల నల్ల బ్యాడ్జీలతో విధులు నిర్వహించాలని వారు కోరుతున్నారన్నారు.

తల్లీ దండ్రులు గర్వపడేలా విద్యార్థులు చదువలి మొండి గౌరెల్లి ఎంపీటీసీ తాండ్ర లక్ష్మమ్మ

ఇబ్రహీం పట్నం, యాచారం మండలం చింతపట్ల గ్రామంలోని ప్రైమరీ స్కూల్ లో విద్యార్థులకు వంటచేసి పెట్టడానికి గిన్నెలు లేవాని స్కూల్ వైస్ చైర్మన్ సంధ్య మొండి గౌరెల్లి ఎంపీటీసీ తాండ్ర లక్ష్మమ్మ కు తెలుపగా వెంటనే స్పందించి సొంత డబ్బులతో వంట గిన్నెలు తీసుకవచ్చి పాఠశాల ప్రధానోపాధ్యాయులు సల్మాన్ రాజు కు అందచేశారు. అనంతరం ఎంపీటీసీ తాండ్ర లక్ష్మమ్మ మాట్లాడుతూ తెరాస పాలనలో విద్యావవస్థ పూర్తిగా నాశనం అయిందని అన్నారు. పాఠశాలలో ఉపాధ్యాయుల కొరత, వంటచేయడానికి పాత్రలు లేకపోవడం,వంటచేసేవారికి కూలి డబ్బులు సరిగ్గా ఇవ్వకపోవడం అలాగే స్కూల్ లలో ఉన్న మరుగుదొడ్లను, తరగతి గదులు శుభ్రం చేయడానికి గతం లో ఆయమ్మ లను కూడా ఈ ప్రభుత్వం తీసివేశారన్నారు తీసివేయడం వల్ల తరగతి గదులు శుభ్రంగా లేక మరుగుదొడ్లు సరిగ్గా పిల్లలు, ఉపాధ్యాయులు ఇబ్బంది పడుతున్నారు. పిల్లలకు సమయానికి యూనిఫామ్ లు,పుస్తకాలు ఇవ్వరు. కేసీఆర్ ప్రభుత్వం ఇటు ప్రజలకు ఇటు విద్యార్థులకు చేసింది ఏమీ లేదన్నారు. ఇవ్వన్నీ పట్టించుకోకుండా విద్యార్థులు గురువులకు,తల్లిదండ్రులు గర్వపడేలా చదువలన్నారు. ఈ కార్యక్రమం లో చింతపట్ల కాంప్లెక్స్ హెడమాస్టర్ సురేష్, ప్రైమరీ స్కూల్ హెడ్ మాస్టర్ సల్మాన్ రాజు, గ్రామస్థులు లిక్కి పాండు రంగా రెడ్డి, ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత అనురుద్ర రెడ్డి,వార్డ్ మెంబెర్ సరస్వతి, హైస్కూల్ చైర్మన్ బిక్షపతి, ప్రైమరి స్కూల్ వైస్ చైర్మన్ సంధ్య,ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు,గ్రామస్థులు మాజి ఉపసర్పంచ్ బండి యాదయ్య, నర్సింహా,శ్రీనివాస్,దానయ్య తదితరులు పాల్గొన్నారు

బేతంపూడి దర్గాలో అన్నదాన కార్యక్రమం

టేకులపల్లి: మండలంలోని బేతంపూడి దర్గాలో ఉర్సు పండగ సందర్భం అన్నదాన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు గత మూడు రోజుల నుంచి దుర్గాల ముస్లిం సోదరులు ఊర్స్ కార్యక్రమం నిర్వహిస్తున్నారు ముస్లిం మత పెద్దలు ప్రత్యేక పూజలు చేస్తున్నారు ఈ కార్యక్రమంలో అన్నదానం నిర్వహిస్తున్న షకీల్ యాసిన్ ఇతర ముస్లిం బేతంపూడి గ్రామస్తులు పాల్గొన్నారు

నిర్లక్ష్యంగా విధులను నిర్వర్తిస్తూ, ప్రభుత్వ నిధులను దుర్వినియోగం చేస్తున్నా రెవెన్యూ అధికారులు..

- పోలె విష్ణు-బహుజన సైన్యం రాష్ట్ర అధ్యక్షులు.
- తెలంగాణ ముఖ్యమంత్రి కేసీఆర్ కు పిర్యాదు చేస్తాం, హైకోర్టును ఆశ్రహిస్తాం -బహుజన సైన్యం.
- ఎర్రగుంటపల్లి పేద గ్రామ ప్రజలకు ఇళ్ల స్థలాల పట్టాలను మంజూరు చేసి,గృహాలను నిర్మించాలి
- ఎర్ర వెంకటేష్ -బహుజన సైన్యం రాష్ట్ర సహాయ కార్యదర్శి

(హైదరాబాద్ జిల్లెలగూడ/శుభ తెలంగాణ/జనవరి 20) బహుజన సైన్యం రాష్ట్ర కమిటీ కార్యాలయంలో ఎర్రగుంటపల్లి గ్రామ ప్రజలతో సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. బహుజన సైన్యం రాష్ట్ర సహాయ కార్యదర్శి ఎర్ర వెంకటేష్ అధ్యక్షతన సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సమావేశంలో ఎర్ర వెంకటేష్ మాట్లాడుతూ నాడు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము జన్మభూమి కార్యక్రమం కింద మా గ్రామానికి చెందిన బిట్ల బుచ్చిరెడ్డి దగ్గర నుండి భూసేకరణ చేసి సర్వే నెంబర్ 105,102 నందు 2 ఎకరాల 25 గుంటల భూమిని ఎర్రగుంటపల్లి గ్రామ పేద ప్రజల ఇళ్ల స్థలాల కొరకు కేటాయించడం జరిగిందని,ఎర్రగుంటపల్లి గ్రామములొ ప్రజలకు పట్టాలు ఇచ్చినారని, మా గ్రామములోని కొందరు అడ్డుపడి నేటికీ ప్రజలకు దక్కకుండా చేస్తున్నారని,దీనిపై గత రెండు సంవత్సరాల నుండి డిండి తహసీల్దార్,దేవరకొండ రెవెన్యూ డివిజినల్ ఆఫీసర్,నల్లగొండ జిల్లా కలెక్టర్, దేవరకొండ ఎమ్మెల్యే రవీంద్రకుమార్ దృష్టికి తీసుకెళ్లామని, కానీ వారు నేటి వరకు పట్టించుకోలేదని, కనుక ఇప్పటికైనా అధికారులు స్పందించి ప్రభుత్వ స్థలాల్ని కాపాడి పేద ప్రజలకు పట్టాలు ఇచ్చి, ఇళ్లను నిర్మించాలని కోరుతూ మా గ్రామ ప్రజలందరము ప్రభుత్వానికి విన్నాపిస్తున్నామని తెలియజేస్తూ, అధికారులు పట్టించుకోకపోతే మేము త్వరలోనే తెలంగాణ ముఖ్యమంత్రి కె. సి. ఆర్ కి విన్నాపిస్తామని, మా న్యాయమైన ప్రాధమిక హక్కులకోసం హైకోర్ట్ ను ఆశ్రహిస్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ముఖ్యం అతిధిగా రాష్ట్ర అధ్యక్షుడు పోలె విష్ణు పాల్గొని మాట్లాడుతూ డిండి తహసీల్దార్ ఇళ్ల స్థలాలకు కేటాయించిన భూమిలో పంచనామా చేసి అధీనంలోకి తీసుకున్నారని, కానీ అక్రమంగా కొనసాగుతున్న పట్టాదారుల పేర్లను తొలగించలేదని, ప్రభుత్వ భూమిని రెవెన్యూ అధికారులు కాపాడలేకపోవడమే కాకుండా వారికి రైతు బందు కేటాయించి ప్రభుత్వ నిధులను దుర్వినియోగం చేస్తున్నారని, స్థానిక రాజకీయ నాయకులతో చేతులు కలిపి ప్రభుత్వ భూమిని కాపాడలేకపోతున్నారని, ఎప్పటికైనా స్థానిక ఎమ్మెల్యే రవీంద్రకూమర్, జిల్లా కలెక్టర్,దేవరకొండ రెవెన్యూ డివిజినల్ ఆఫీసర్, డిండి తహసీల్దార్ మరియు పోలీస్ అధికారులు తక్షణమే చర్యలు తీసుకొని ఎర్రగుంటపల్లి గ్రామ పేద ప్రజలకు ఇళ్ల స్థలాల పట్టాలు మంజూరు చేసి, వారికి గృహాలు నిర్మించాలని బహుజన సైన్యం తరపున విజ్ఞప్తి చేస్తున్నామని,ప్రభుత్వ పెద్దలను కలసి వివరిస్తామని, అవసరమైతే న్యాయ పోరాటానికి సిద్ధమవుతామని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో బహుజన సైన్యం సభ్యులు గ్రామ ప్రజలు బొర్ర లక్ష్మణ్, కడారి రామస్వామి,ఎర్ర వెంకటయ్య, కొమ్ము రవి,గోరటి కృష్ణయ్య, కడారి శ్రీను,పల్లె అంజయ్య, యనమల విష్ణు, ఎర్పుల అంజయ్య,రమేష్ మొదలైన సభ్యులు పాల్గొని ప్రభుత్వాన్నికి విజ్ఞప్తి చేశారు.

జాతీయ ఓటరు దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించాలని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్‌రాజ్ అన్నారు

రంగారెడ్డి జిల్లా ఈనెల 25న రాష్ట్ర వ్యాప్తంగా 13వ జాతీయ ఓటరు దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించాలని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్‌రాజ్ అన్నారు.

శుక్రవారం సంయుక్త ఎన్నికల అధికారి రవికిరణ్ తో కలిసి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జిల్లా కలెక్టర్లు సంబంధిత అధికారులతో జాతీయ ఓటరు దినోత్సవం, పి.ఎస్.ఈ. ఎంట్రీ ధృవీకరణ, ఓటర్ ఎపిక్ కార్డుల జారీ, ఓటర్ ఐ.డి.తో ఆధార్ అనుసంధానం ప్రక్రియపై సమీక్ష సమావేశం నిర్వహించారు.

ఈ సందర్భంగా రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి మాట్లాడుతూ ఓటు హక్కు సక్రమంగా వినియోగించడం ద్వారా సమర్థవంతమైన నాయకత్వాన్ని ఎన్నుకొని దేశ అభివృద్ధిలో కీలకపాత్ర పోషించవచ్చని, అర్హత గల ప్రతి ఒక్కరు తమ ఓటు హక్కును నిర్భయంగా, పారదర్శకంగా వినియోగించుకోవాలని తెలిపారు. జిల్లాలలో రాబోయే 15 రోజుల్లో ఓటరు జాబితాలో ఉన్న పి.ఎస్.ఈ. ఎంట్రీలు 100 శాతం క్షేత్రస్థాయి పరిశీలన పూర్తయ్యేలా జిల్లా ఎన్నికల అధికారులు చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఈ నెల 25న రాష్ట్ర వ్యాప్తంగా 13వ జాతీయ ఓటర్ల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించేందుకు అవసరమైన పూర్తి స్థాయి ఏర్పాట్లు చేయాలని, ప్రతి జిల్లాలో ఎన్నికల కమీషన్చే జారీ చేయబడిన పాటను మైక్ల ద్వారా వినిపించిన అనంతరం అందరితో ప్రతిజ్ఞ చేయించాలని, స్థానిక కేబుల్ ఛానళ్లలో, సినిమా థియేటర్లలో ప్రదర్శించాలని తెలిపారు. ప్రతి గ్రామంలో, మున్సిపాలిటీలో ఓటరు దినోత్సవం వేడుకలను నిర్వహించి ప్రతిజ్ఞ చేయించాలని, రాష్ట్ర వ్యాప్తంగా 35 వేల పోలింగ్ కేంద్రాల పరిధిలో ఉన్న 12 లక్షల పి.ఎస్.ఈ. ఎంట్రీలను బూత్ స్థాయి అధికారులు రాబోయే 15 రోజుల్లో 100 శాతం క్షేత్రస్థాయి పరిశీలన పూర్తి చేయాలని, ఆ దిశగా జిల్లా ఎన్నికల అధికారులు పర్యవేక్షించాలని తెలిపారు. జిల్లాలలో నూతనంగా ఓటు నమోదు చేసిన అభ్యర్థులకు ఓటరు కార్డులు పోస్టల్ శాఖ.

వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో చిరుధాన్యాలపై అవగాహన

కామారెడ్డి జిల్లా పిట్లం మండల కేంద్రంలోని శుక్రవారం నాడు వ్యవసాయ శాఖ జిల్లా అధికారి భాగ్యలక్ష్మి ఆధ్వర్యంలో, చిరుధాన్యాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, చిరుధాన్యాల యొక్క ప్రాముఖ్యత రైతులకు ప్రతి గ్రామంలో తెలియజేయాలని చిరుధాన్యాలు మనిషి ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తాయని విటమిన్ లోపం లేకుండా ఆరోగ్యవంతంగ ఉంటారని అన్ని రకాలుగా చిరుధాన్యాలు మనిషి మనగడం ఎంతో మేలు చేస్తాయని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో జుక్కల్ నియోజకవర్గం వ్యవసాయ అధికారులు, బాన్సువాడ డివిజన్ అధికారులు, మరియు పిట్లం మండల ఎంపీపీ కవిత విజయ్, జెడ్పిటిసి శ్రీనివాస్ రెడ్డి, వైస్ ఎంపీపీ లక్ష్మారెడ్డి, మండల రైతు సమన్వయ సమితి అధ్యక్షులు దేవేందర్ రెడ్డి, డిసిసిబి డైరెక్టర్ సాయి రెడ్డి, సింగిల్ విండో చైర్మన్ శపథం రెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ నరస గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

కంటి వెలుగు పకడ్బందీగా నిర్వహిస్తాం.

తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ ఎంతో ప్రతిష్టాత్మకంగా అమలు చేసిన రెండో విడత కంటి వెలుగు కార్యక్రమాన్ని పకడ్బందీగా నిర్వహిస్తామని

కంటి వెలుగు జిల్లా క్వాలిటీ కంట్రోల్ అధికారి డాక్టర్ రోహిత్ కుమార్ అన్నారు. శుక్రవారం పిట్లం మండలంలోని బ్రహ్మన్ పల్లి గ్రామంలోని కంటి వెలుగు శిబిరాన్ని డాక్టర్ రోహిత్ కుమార్ తో కలిసి డివిజన్ ఇంచార్జి డాక్టర్ శివ కుమార్ తనిఖీ చేశారు. ఈసందర్భంగా

కంటి వెలుగు ద్వారా ఎంతమందికి కంటి పరీక్షలు చేశారని వైద్యాధికారిణి భవాని, కంటి వైద్యులు మహమ్మద్ నిసార్ లకు అడిగి తెలుసుకున్నారు. మొత్తం ఇప్పటివరకు 98 మందికి కంటి పరీక్షలు నిర్వహించడం జరిగిందని, పదిమందికి కంటి అద్దాలు పంపిణీ చేయడం జరిగిందని తెలిపారు. 20 మందికి కంటిలో మోతి విందు ఉందని గుర్తించడం జరిగిందని, 21 మందికి కంటి అద్దాలు అవసరం ఉందని ఆర్డర్ చేయడం జరిగిందని చెప్పారు. ఉదయం 9 గంటల నుండి 4 గంటల వరకు కంటి పరీక్షలు నిర్వహించాలని సూచించారు. వృద్ధులకు ఇలాంటి ఇబ్బందులు కలగకుండా చూడాలన్నారు. కంటి వెలుగు కార్యక్రమం నిర్లక్ష్యం చేయకుండా పకడ్బందీగా అమలు చేయాలన్నారు.

జగద్గిరిగుట్ట హెడ్ కానిస్టేబుల్ శ్రీమన్నారాయణ గారు మరనిచరు

జగద్గిరిగుట్ట హెడ్ కానిస్టేబుల్ శ్రీమన్నారాయణ గారు అకాల మరణం చెందారని విషయం తెలియగానే కూకట్పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు గారు రాందేవ్ ఆసుపత్రికి చేరుకుని ఆయన భౌతిక కాయానికి నివాళులర్పించి వారి కుటుంబ సభ్యులనీ పరామర్శించి వారికి తన ప్రగాఢ సానుభూతి తెలియజేశారు... అనుకోని ఈ సంఘటన వల్ల కలత చెందిన కుటుంబానికి ధైర్యంగా ఉండాలని తెలిపారు...

తెలంగాణ ప్రభుత్వం - ఉద్యానశాఖ

ఆయిల్ ఫామ్ సాగు కు ఉద్యాన శాఖ అందించు రాయితీలు

ఆయిల్ పామ్ సాగు చేపట్టదలచిన రైతులు క్రింద తెలిపిన డాక్యుమెంట్లుజిరాక్స్ కాపీలను ఇచ్చి దరఖాస్తు చేసుకోవలెను.

1. ఆధార్ కార్డు జీరాక్స్
2. బ్యాంకు పాస్ పుస్తకం జిరాక్స్
3. పట్టాదారు పాసు పుస్తకం జిరాక్స్ కాపీ
4. 1-బి కాపీ జిరాక్స్
5. పాస్ సైజు ఫోటో-2

ఆయిల్ పామ్ సాగు కు ఉద్యాన శాఖ అందించు రాయితిలు :

- 193 రూపాయలు ఒక మొక్క ఖరీదు కానీ రైతు చెల్లించవలసినది 20 రూ?లు మాత్రమే. మిగిలినది రాయితి
- ఎకరానికి 57 మొక్కలు.
- 4సంవత్సరాల వరకు తోట నిర్వహణ ఖర్చు ఇవ్వబడును.
- మొదటి సంవత్సరం : ఎకరాకు 2100 రూఎలు మరియు అంతరపంటవేసినందుకు ఎకరానికి 2100 రూ?లు మొత్తం ఎకరానికి 4200 రూఎలు
- రెండవ సంవత్సరం పైన తెలిపినవిధంగా ఎకరానికి 4200
- మూడవ సంవత్సరం : పైన తెలిపిన విధంగా ఎకరానికి ?4200 ఎకరానికి
- నాల్గవ సంవత్సరం పైన తెలిపిన విధంగా ?4200 ఇవ్వబడును
- రైతు ఎన్ని ఎకరాలు సాగు చేపట్టినా రాయితీ ఇవ్వబడును
- డ్రిప్ సేద్యం ద్వారా నీరు అందించుటకు 80% నుండి 100% వరకు రైతు కేటగిరిననుసరించి రాయితీ ఇవ్వబడును.

కాంగ్రెస్ పార్టీ ఇబ్రహీంపట్నం మున్సిపాలిటీ నూతన కమిటీ ఎన్నిక

ఇబ్రహీంపట్నం : ఇబ్రహీంపట్నం మున్సిపాలిటీ కమిటీని కాంగ్రెస్ పార్టీ టిపిసిసి ఉపాధ్యక్షుడు మాజీ ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి ఆధ్వర్యంలో శుక్రవారం నాడు స్వగ్రామమైన తోరూర్ లో నూతన కమిటీని ఎన్నుకోవడం జరిగింది.

కాంగ్రెస్ పార్టీ ఇబ్రహీంపట్నం మున్సిపాలిటీ అధ్యక్షుడుగా ఆకుల ఆనంద్ కుమార్,వైస్ ప్రెసిడెంట్ గా పెద్దగారి శ్రీకాంత్,పల్లటి భూపాల్, పంది యాదయ్య,

జనరల్ సెక్రటరీగా సొప్పరి రవికుమార్(టోనీ),దొంతన మోని రాజు ఎన్నుకున్నారు. అలాగే

సోషల్ మీడియా ఇబ్రహీంపట్నం ఇన్చార్జిగా ఎన్ను గోవర్ధన్ రెడ్డి, సోషల్ మీడియా కోఆర్డినేటర్ సాయి తేజ, పబ్బ శీను,ఆర్గనైజింగ్ సెక్రటరీ,బీసీ సెల్ ప్రెసిడెంట్ గా కాకి నాగార్జున,రంగన్న సారధ్యంలో నూతన కమిటీని ఎన్నుకోవడం జరిగింది. అనంతరం మాట్లాడుతూ నూతనంగా ఎన్నికైన వారందరూ పార్టీ కోసం చురుకుగా పని చేయాలన్నారు అలాగే రాబోయే ఎలక్షన్లో కాంగ్రెస్ పార్టీని గెలిచేలా కార్యకర్తలు కృషి చేయాలని అన్నారు. అనంతరం నూతనైనంగా ఎన్నికైన వారందరూ మాకు పదవికి సహకరించిన మల్ రెడ్డి రంగారెడ్డికి కాంగ్రెస్ పార్టీకి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ మార్కెటింగ్ చైర్మన్ కంబాలపల్లి గుర్నాథ్ రెడ్డి, పిఎసిఎస్ డైరెక్టర్ ఏదుళ్ళ పాండురంగారెడ్డి, గౌస్ పాషా,కొంద్రు ప్రవీణ్, కిషన్ బుచ్చిరెడ్డి,సెల్మా రెడ్డి కాంగ్రెస్ కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

ముదిరాజ్ సంఘం భవన నిర్మాణం కోసం వినతి పత్రం

● ముదిరాజ్ సంఘం నాయకులు

అబ్దుల్లాపూర్మెట్ మండల ముదిరాజ్ సంఘ కమ్యూనిటీ హాల్ నిర్మాణం కొరకు శుక్రవారం రోజున ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్ రెడ్డి ని స్థానిక సర్పంచ్ చెరుకు కిరణ్ కుమార్ గౌడ్, టిఆర్ఎస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు గుండె రవీందర్, ముదిరాజ్ సంఘం అధ్యక్షుడు మచ్చగొని రమేష్ ముదిరాజ్ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది. ముదిరాజ్ భవన నిర్మాణం కొరకు నిధులు మంజూరు చేయాలని కోరారు. ఇట్టి విషయాన్ని ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్ రెడ్డి సానుకూలంగా స్పందించారు. ఈ కార్యక్రమంలో ముదిరాజ్ సంఘ నాయకులు ఎం రంగయ్య, కో ఆప్షన్ సభ్యులు ఏ వెంకటయ్య, జై యాదగిరి, ఎం సంతోషమహేందర్, వార్డు సభ్యులు ఎం ప్రభాకర్, ఎం సత్తయ్య, ఈ చిన్న జంగయ్య, కే ప్రశాంత్, పి సంతోష్, ఈ మల్లేష్, ఏ రామకృష్ణ, ఎం రమేష్, జె రాజేష్, తదితరులు పాల్గొన్నారు.

ఇల్లందు ఎమ్మెల్యే ను కలిసిన ఎం ఎస్ పి నాయకులు గుగ్గిళ్ల

మహబూబాబాద్ జిల్లా బయ్యారం:. తెలంగాణ రాష్ట్రం లో అనాధ పిల్లలకు ప్రభుత్వమే రెసిడెన్షియల్ కళాశాల లు ఏర్పాటు చేసి,వారికి 5% రిజర్వేషన్ కల్పించాలని,అనాధ పిల్లలకు స్మార్ట్ కార్డులు ఇప్పించి,వారికి కూడా పింఛన్ మంజూరు చేయాలని,అనాధ పిల్లల సమస్యలను గౌరవ ముఖ్యమంత్రి కి తెలియజేయాలని మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు ఇల్లందు ఎమ్మెల్యే హరిప్రియ ని కలిసి వినతి పత్రం అందజేస్తున్న ఎం ఎస్ పి మహబూబాబాద్ జిల్లా కో ఆర్డినేటర్ గుగ్గిళ్ల పీరయ్య మాదిగ,ఎం ఎస్ పి బయ్యారం మండల నాయకులు సంగపొంగు శ్రీను,తుడుం రాజేష్,చల్లా గోవర్ధన్, కొమిరె జనార్ధన్, మహబూబాబాద్ మండల నాయకులు పెద్దమామూల అంజిబాబు, మండల అధ్యక్షుడు బాధవత్ గోపి నాయక్,మైదం రవి,ఈ దురు సైదులు తదితరులు పాల్గొన్నారు,

సమగ్ర వ్యవసాయ కార్మిక చట్టాన్ని అమలు చేయాలి

● ఏఐపీకేఎంఎస్ డిమాండ్

మహబూబాబాద్ జిల్లా బయ్యారం:. అఖిల భారత ప్రగతిశీల వ్యవసాయ కార్మిక సంఘం(ఏఐపీకేఎంఎస్)బయ్యారం మండల కమిటీ ఆధ్వర్యంలో శుక్రవారం బయ్యారం మండల కేంద్రంలో ప్రదర్శన నిర్వహించి తహసిల్దార్ ఆఫీస్ ముందు ధర్నా చేసి తాసిల్దార్ కి వినతిపత్రం ఇవ్వడం జరిగింది అనంతరం ఈ కార్యక్రమం ఉద్దేశించి వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు ఉమా గాని సత్యం మాట్లాడుతూ వ్యవసాయ కార్మికులకు సంక్షేమం కోసం కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు సమగ్రమైన కేంద్ర శాసనాన్ని తీసుకురావాలని అట్లాగే కేంద్రంతో పని లేకుండా రాష్ట్ర ప్రభుత్వం కూడా సమగ్ర శాసనసత్వం చేసి అమలకు పూలుకోవాలని డిమాండ్ చేశారు .

అదేవిధంగా మిగులు ప్రభుత్వ దేవాదాయ ధర్మాదాయ భూములను వ్యవసాయ కార్మికులకు పంచాలి

గ్రామాల్లో రిజిస్టర్ ద్వారా వ్యవసాయ కార్మికుల పేర్లు నమోదు చేసి గుర్తింపు కార్డులు ఇవ్వాలి .

పిఎఫ్ సౌకర్యం కల్పించాలి వ్యవసాయ కార్మికులకు సంక్షేమానికి ప్రత్యేక లేబర్ డిపార్ట్మెంట్ ని ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు వ్యవసాయ కార్మికులకు ట్రేడ్ యూనియన్ హక్కులు కల్పించాలని 57 సంవత్సరాలు నిండిన ప్రతి వ్యవసాయ కార్మికునికి పదివేల రూపాయల పెన్షన్ ఇవ్వాలని వ్యవసాయ కార్మికుని కుటుంబాలలో పని చేస్తున్న వారందరికీ ప్రభుత్వమే ప్రీమియం చెల్లిస్తూ జీవిత బీమా సౌకర్యం కల్పించాలని అన్నారు

వ్యవసాయ కార్మికులకు ఇండ్ల స్థలాలు డబల్ బెడ్ రూమ్ ఇండ్లు ఇంటి నిర్మాణానికి అవసరమైన డబ్బులను ప్రభుత్వమే ఇవ్వాలని డిమాండ్ చేశారు వ్యవసాయ కార్మికుల పిల్లలకు నాణ్యమైన విద్యను అందించి వారి కుటుంబా లకు పూర్తి వైద్య సౌకర్యం ప్రభుత్వమే కల్పించాలని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా అధ్యక్షులు కామ్రేడు పూణెం ప్రభాకర్ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా సహాయ కార్యదర్శి ఆవుల కట్టయ్య రైతు సంఘం జిల్లా నాయకులు కత్తి అశోక్ సిపిఐఎంఎల్ ప్రజాపంద మండల కార్యదర్శి బిల్లా కంటి సూర్యం ఐ ఎఫ్ టి యు జిల్లా ఉపాధ్యక్షులు జక్కుల యాకయ్య కాష్మల్ల వెంకన్న గుడిమెట్ల శ్రీను కొంగ భద్రయ్య ఎస్కే జానీ పి వై ఎల్ జిల్లా కార్యదర్శి పైన యాకయ్య ఐ ఎఫ్ టి యు జిల్లా సహాయ కార్యదర్శి కె భాస్కర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు .....

డాక్టరేట్ అందుకున్న సిహెచ్ జ్యోతి

హనుమకొండ జిల్లా కాకతీయ విశ్వవిద్యాలయ మైక్రో బయాలజీ విభాగ పరిశోధకురాలు సిహెచ్ జ్యోతి కి విశ్వవిద్యాలయ పరిక్షల నియంత్రణ అధికారి ఆచార్య పి మల్లారెడ్డి డాక్తోరాటే ప్రకటించారు, డాక్టర్ సిహెచ్ జ్యోతి "బయో కాంక్రీటి డెవలప్మెంట్ అఫ్ సెల్ఫ్ హీలింగ్ కాంక్రీటి యుసింగ్ డిఫరెంట్ ఎక్స్ట్రేమోఫిలిక్ బ్యాక్టిరియాల్ స్ట్రెస్" అనే అంశం పై విభాగ ఆచార్యులు డాక్టర్ పి వెంకటయ్య పర్యవేక్షణలో పూర్తీ చేసారు,హనుమకొండ కు చెందినా డాక్టర్ సిహెచ్ జ్యోతి ని పలువురు బోధనా, బోధనేతర సిబ్బంది, పరిశోధకులు, విద్యార్థులు అబినందించారు.

ఘనంగా 1896 శ్రీసర్వసౌభాగ్య దేవీత్రయ గీతాజ్ఞాన యజ్ఞ కార్యక్రమం

తెలంగాణ టూరిజం డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ ఉప్పల శ్రీనివాస్ గుప్త

ఎల్బీనగర్ : ఎల్బీనగర్ నియోజకవర్గం, కర్మన్‌ఘాట్ లోని శ్రీ లక్ష్మీ కన్వెన్షన్ హాల్ లో జరిగిన 1896 శ్రీసర్వసౌభాగ్య దేవీత్రయ గీతాజ్ఞాన యజ్ఞ కార్యక్రమంలో యజ్ఞ పర్యవేక్షణ బ్రహ్మశ్రీ మురుకుంట్ల రాజేశ్వర శర్మ (కురుమిద్ద), ప్రథమ యజ్ఞ ప్రారంభకులు శ్రీశ్రీశ్రీ రామకృష్ణాన ందగిరి,(భూమానంద ఆశ్రమము గండి) యజ్ఞ నేతృత్వము శ్రీశ్రీశ్రీ మాతా ప్రతిభానంద భారతి వారు, (భూమానంద ఆశ్రమాధిపతులు) శ్రీశ్రీశ్రీ పరిపూర్ణా నందగిరి స్వామి వారు (వ్యాస ఆశ్రమాధిపతులు) పాల్గొని, యజ్ఞ, పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా తెలంగాణ రాష్ట్ర టూరిజం డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్, ఐ.వి.ఎఫ్ జాతీయ ప్రధాన కార్యదర్శి ఉప్పల శ్రీనివాస్ గుప్త హాజరయి, ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సీఎం కేసీఆర్ నాయకత్వంలో దేవాలయాలకు పూర్వ వైభవం,తెలంగాణ వచ్చాకే కనీవినీ ఎరుగని రీతిలో దేవాలయాల అభివృద్ధి జరిగింది.గతంలో అత్యంత నిర్లక్ష్యానికి గురైన మన దేవాలయాలు, మన కవులు, కళాకారులకు తెలంగాణ వచ్చాకే... తగిన గౌరవం, గుర్తింపు దక్కింది. కనీవినీ ఎరుగని రీతిలో దేవాలయాల అభివృద్ధి జరుగుతున్నది.రాష్ట్రంలో ఒక్క యాదాద్రి మాత్రమే కాదు వేములవాడ, కోమరవెల్లి ఇలాఅన్ని దేవాలయాలు, అతి పురాతన, కాకతీయ కాలం నాటి దేవాలయాల పునరుద్ధరణ, జీర్ణోద్ధరణ జరుగుతున్నది. ధూప దీప నైవేద్యాలకు నోచని చిన్న చిన్న గుడులు, గోపురాలు కూడా ఇవ్వాళ కళకళలాడుతున్నాయి. భక్తులరాకతో కిటకిటలాడుతున్నాయి అన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం-గడ్డి అన్నారం అధ్యక్షుడు బాలరాజు గుప్త, శ్రీనివాస్ గుప్త, ఎల్ఐసి ఆనంద్, సూరిశెట్టి బాలమ్మ సింహ్మయ్య గుప్త యాజమాన్యం కుమారులు, కుటుంబసభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

సింహ గర్జన బహిరంగ సభను విజయవంతం చేయాలని

తుడుం దెబ్బ పిలుపు

మహబూబాబాద్ జిల్లా బయ్యారం:.. బయ్యారం మండల కేంద్రంలోని కొమరం భీమ్ విగ్రహం వద్ద శుక్రవారం ఆదివాసి హక్కుల పోరాట సమితి తుడుం దెబ్బ మండల అధ్యక్షుడు పూనేమ్ పార్థ, అధ్యక్షతన జరిగిన సమావేశంలో తుడుం దెబ్బ, రాష్ట్ర అధ్యక్షులు వట్టం ఉపేందర్ మాట్లాడుతూ ఐదవ షెడ్యూల్ ప్రాంతంలోని ఆదివాసులకు స్వయం పరిపాలన కావాలని, ఆదివాసి అమరవీరులు ఎందరో త్యాగాల ఫలితమే ఐదవ షెడ్యూల్ ప్రాంతమని, షెడ్యూలు ప్రాంతం ఆదివాసులకు అనేక చట్టాలు జీవోలు ఉన్నా కూడా ఆదివాసీలకు అన్యాయం జరుగుతుందని కొనియాడారు, భారత రాజ్యాంగం లోని ఐదవ షెడ్యూల్ కచ్చితంగా అమలు చేయాలని, 1/70 చట్టం, పెసా చట్టం, అడవి అక్కుల గుర్తింపు చట్టం, వంటి చట్టాలను పకడ్బందీగా అమలు చేయాలని తెలియజేశారు, అలాగే ఏజెన్సీ నుండి అక్రమ గిరిజనేతరలను మైదానం ప్రాంతాలకు పంపించివేయాలని ఏజెన్సీ అక్రమ గిరిజనేతరుల రేషన్ కార్డ్, ఓటర్ కార్డ్, ఆధార్ కార్డు, వంటి వాటిని రద్దు చేయాలని డిమాండ్ చేశారు, అలాగే జీవో నెంబర్ పునరుద్ధరించి 29 ప్రభుత్వ శాఖల్లో ఉన్న జీవోలను కచ్చితంగా అమలు చేయాలని విన్నవించారు, కొత్తగూడ మండల కేంద్రంలోని ఈ నెల 29న జరగబోయే ఐదవ షెడ్యూల్ రక్షణకై ఆదివాసింహ గర్జన బహిరంగ సభను ఆదివాసి ప్రజలు, ప్రజాసామికవాదులు, విద్యార్థులు, ఉద్యోగులు, మేధావులు, మహిళలు, అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో తుడుందెబ్బ జిల్లా అధ్యక్షులు జిల్లా ప్రధాన ప్రచార కార్యదర్శి కుంజ రామనాదం, మండల ప్రచార కార్యదర్శి కుంజ విక్రం, జిల్లా ఉపాధ్యక్షులు గలిగే రమేష్, రాజేష్, మరియు ఏ టి ఎఫ్ జిల్లా అధ్యక్షులు సిద్ధ బోయిన బిక్షం, ఏటిఎఫ్ జిల్లా నాయకులు వట్టం లింగరాజ్, సుంచు రవీందర్, వాసం నాగేశ్వరావు, వెనక ప్రభాకర్, వట్టం సాయిలు, తదితరులు పాల్గొన్నారు.

ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు అభినందనీయం...

● కోన్నే గ్రామ సర్పంచ్ వేముల వెంకట్ గౌడ్...

జనగామ నియోజకవర్గం బచ్చన్నపేట మండలంలోని కోన్నే గ్రామంలో మల్లారెడ్డి -నారాయణ ఆసుపత్రి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఉచిత వైద్య శిబిరాన్ని గ్రామ సర్పంచ్ వేముల వెంకట్ గౌడ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...అందరూ ఆరోగ్యంగా ఉంటేనే సమాజం బాగుంటుందన్నారు.ప్రతి కుటుంబానికి వైద్యం అందించాలనే లక్ష్యంతో ఈ ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేశారన్నారు.వైద్య పరీక్షలు చేసి అవసరమైన వారికి ఉచితంగా మందులు అందచేస్తున్నందుకు మల్లరెడ్డి ఆసుపత్రి యాజమాన్యానికి ధన్యవాదాలు తెలిపారు.అధిక సంఖ్యలో వచ్చిన ప్రజలు ఉచితంగా మందులు పంపిణీ, వైద్య పరీక్షలు చేయించుకున్నారు.. ఈ కార్యక్రమంలో పంచాయితీ కార్యదర్శి ఉపేందర్, వార్డు సభ్యులు భరత్, దశరథ్,వైద్యుల బృందం, గ్రామపంచాయితీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు..

ఏం అభివృద్ధి చేశారని ప్రగతి నివేదన యాత్ర

- బిజెపి యాచారం మండలం అధ్యక్షులు తాండ్ర రవీందర్ ఘాటు విమర్శ
- అభివృద్ధి చేసి ఉంటే ఫార్మాసిటీ భూ బాధితుల గ్రామాన్ని నుంచి చేయాలన్నారు
- ఫార్మసిటీ భూములు కోల్పోయిన రైతులు ఎన్నికల్లో తగిన బుద్ధి చెప్తారు
- దత్తత గ్రామాల్లో నైనా ఏమి అభివృద్ధి చేశారో చెప్పాలన్నారు

ఇబ్రహీంపట్నం :యాచారం మండల కేంద్రం లో బిజెపి మండల అధ్యక్షులు తాండ రవీందర్ ఆధ్వర్యంలో మీడియా సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ నెల 22 నుంచి ఎమ్మెల్యే తనయుడు మంచిరెడ్డి ప్రశాంత్ కుమార్ రెడ్డి నందివనపర్తి నుంచి పాదయాత్ర చేస్తున్న నేపథ్యంలో మీరు దత్తత తీసుకున్న నందివనపర్తి,సింగారం గ్రామాల్లో ఏవిధంగా ఎమ్ అభివృద్ధి చేశారో చెప్పాలని అన్నారు. ఓంకారేశ్వర దేవస్థానానికి సంబంధించిన 400 ఎకరాల భూమి ఎవరి ఆధీనంలో ఉందని అన్నారు. తొందర్లోనే ఫార్మసిటీని రద్దు చేయకుంటే రైతులు తగిన బుద్ధి చెప్తానన్నారు. ఫార్మాసిటీని రద్దు చేసి కొత్తపల్లి లో ఉన్న బొక్కల కంపెనీ ని మూసివేయలి డిమాండ్ చేశారు. మండలం లో ఉన్న మైనింగ్ జోన్ ను రద్దు చేసి అర్హులైన వారందరికీ డబల్ బెడ్ రూమ్ ఇండ్లు, దళిత బంధు,పెండింగ్ లో ఉన్న రేషన్ కార్డులను వెంటనే ఇవ్వాలని హామీలను నెరవేర్చిన తర్వాత పాదయాత్ర చేయాలని అన్నారు 15 సంవత్సరాల నుంచి అధికారం లో ఉండి యాచారం మండలంలో ఎం అభివృద్ధి చేసారని తెలపాలన్నరు. ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం కోసం మొదటి నుంచి పోరాటం చేసింది బీజేపీ పార్టీ మాత్రమేనని,గ్రామాల్లో సిమెంట్ రోడ్ల నిర్మాణానికి కేంద్ర ప్రభుత్వం నిధులు విడుదల చేస్తే,రాష్ట్ర ప్రభుత్వం తానే విడుదల చేశామని గొప్పలు చెప్పుకుంటుందని అన్నారు.ఈ కార్యక్రమంలో బీజేపీ మండల ప్రధాన కార్యదర్శి నడి కుడి కృష్ణ, యువ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి పగడాల శ్రీశైలం, మల్కిజ్ గూడ ఉప సర్పంచ్ నరేష్, నాయకులు శ్రీనాద్,పత్తి రాజు తదితరులు పాల్గొన్నారు

రాష్ట్రస్థాయిలో ప్రతిభ చాటిన బాల భారతి,విద్యార్థిని

ఈ నెల19న హైదరాబా దులో తెలంగాణ సోషల్ స్టడీస్ టీచర్స్ ఫోరం ఆధ్వర్యంలో నిర్వహించిన రాష్ట్రస్థాయి సాంఘిక శాస్త్రం టాలెంట్ టెస్ట్ లో స్థానిక బాల భారతి విద్యాలయం విద్యార్థిని పసుమర్తి యోగిత పదవ తరగతి ప్రైవేట్ పాఠశాలల విభాగంలో ఆరవ స్థానాన్ని కైవసం చేసుకుంది. ఈ విద్యార్థినికి రాష్ట్రస్థాయి సాంఘిక ఫోరం అధ్యక్షులు రతన్ పాండే మెడల్ మరియు ప్రశంసా పత్రంతో సత్కరించారు,ఈసందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ కోటగిరి ప్రవీణ్,హెచ్ఎం ఉస్మాన్,సాంఘిక శాస్త్ర బోధకులు నరసింహారావు,గౌస్యాబేగం మరియు ఉపాధ్యాయ బృందం విద్యార్థిని ని అభినందించారు.

పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ సాధారణ సర్వసభ్య సమావేశం

ఎజెండాలో ప్రవేశపెట్టిన పలు అంశాలపై కౌన్సిల్ ఏకగ్రీవ తీర్మానం

పీర్జాడిగూడ మున్సిపల్ కార్పొరేషన్ లో మేయర్ జక్క వెంకట్ రెడ్డి అధ్యక్షతన సాధారణ సర్వసభ్య సమావేశం శుక్రవారం నిర్వహించారు.ఈ సమావేశంలో 22 అంశాలతో కూడిన ఎజెండాను కౌన్సిల్ ఏకగ్రీవంగా ఆమోదం తెలిపింది.

చర్చించిన అంశాలు:::

స్వచ్ఛ సర్వేక్షన్- 2022 లో భాగంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కేటాయించిన రూ.2 కోట్లను సానిటేషన్ విభాగానికి అవసరమైన 5 స్వచ్ఛ ఆటోలు సుమారు రూ43 లక్షలు, వార్డ్ వారీగా రూ 10 లక్షలతో కంపోస్టింగ్ కేంద్రాలు ఏర్పాటు చేయడం, రూ 50 లక్షలతో డి ఆర్ సి సి సెంటర్ ను అభివృద్ధి చేయడం, రూ40 లక్షలతో 1 జేసీబీ కొనుగోలు, రూ 6 లక్షలతో రెండు ట్రిప్పింగ్ ట్రాలీల కొనుగోలు,రూ15 లక్షలతో 2 ట్రాక్టర్లు, రూ10లక్షలతో సమీకృత వ్యర్థ పదార్థాల శుద్దీకరణ పార్క్ యందు స్వచ్ఛ ఆటోలు జి పి ఎస్ ట్రాకింగ్ ద్వారా పర్యవేక్షించుటకు అవసరమైన కమాండ్ కంట్రోల్ సెంటర్ పూర్తి స్థాయిలో అదునీకరించడం అలాగే స్వచ్ఛ వాలంటీర్లకు గౌరవ వేతనం అందించుటకు రూ26 లక్షలకు కేటాయిస్తూ ప్రతిపాదనలు ప్రభుత్వానికి పంపించడం జరిగింది. తాగునీటి సమస్య లేకుండా క్రమంతప్పకుండ మంచినీరు సరఫరా చేసి, అవసరమైన చోట కొత్త పైప్ లైన్ తో పాటు జంక్షన్ నిర్మించడం. వీధి వ్యాపారులకోసం ప్రయోగాత్మకంగా నిర్మిస్తున్న "స్ట్రీట్ వెండింగ్ జోన్ " త్వరగా పూర్తి చేసి అర్హులైన వారికి అందించడం.దోమల నివారణకు అవసరమైన కొత్త ఫాగింగ్ మిషన్లను కొనుగోలు చేయడం. అలాగే చెరువుల చుట్టు ఉన్న కాలానీలతో అదనంగా ఫాగింగ్ చేసే విధంగా సభ్యులు కోరడం జరిగింది. ప్రజల మానిసిక, శారీరక దృఢత్వం కోసం వివిధ డివిజన్లలో అవసరమైన చోట ఓపెన్ జిమ్ ఏర్పాటు చేయడం.పలు డివిజన్లలో అవసమైన చోట కరెంట్ స్తంబాలను ఏర్పాటు చేయవలసిందిగా సభ్యులు విద్యుత్ అధికారులను అడగడంతో పట్టణ ప్రగతి నిధులు మంజూరైనా వెంటనే వాటిని విద్యుత్ స్తంబాలతో పాటు ఇంటర్ పోల్స్ ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు.

వివిధ కాలానీలలో రోడ్డు గుంతలు పడి వాహనదారులకు ఇబ్బందులు పడుతున్న దృష్ట్యా తక్షణమే వాటిని మరమ్మత్తు చేయవలసిందిగా అధికారులను ఆదేశించడం జరిగింది.

కుక్కల, పందుల, కోతుల నివారణకు అవలంభించాల్సిన ప్రణాళిక సిద్ధం చేయడం.

ఓపెన్ నాలాలు ఉన్న ప్రాంతాలను గుర్తించి తక్షణమే వాటికి ప్రహరీ గోడ నిర్మాణం చేయవలసిందిగా అధికారులను సూచించడం జరిగింది.ఈ సమావేశంలో మున్సిపల్ కమీషనర్ డా. పి రామకృష్ణ రావు, డిప్యూటీ మేయర్, కార్పొరేటర్లు, కొ ఆప్షన్ సభ్యులు,మున్సిపల్,రెవిన్యూ, హెచ్ ఎం డబ్ల్యు ఎస్ అధికారులు, విద్యుత్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

Edited, Printed, Published & Owned by Sri N.C. Shekar.Corporate Office : Rama Krishna Publications, D. No: 8-3-319/8,Flat No:304 Prasanthiram Towers, Ameerpet, Hyderabad, Telangana- 35, India.RNI-TELTEL/2017/72695,Editor :N.C.Shekar.Cell :7799911110.Email:subhatelangana@gmail. com